Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10

గురువారం, సెప్టెంబరు 25, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం




# విజయవాడ హాటెస్ట్ సిటీ, కూల్ పీపుల్

**ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్.. విజయవాడ ఉత్సవ్‌లో తెలుగు భాష, సంస్కృతి వైభవాన్ని ప్రశంసించిన ఉపరాష్ట్రపతి**

**తెలుగు భాష సాహిత్యభరితం, సంగీతభరితం - అందుకే అందమైనది**

**నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది రోజులు పూజించడం భారతీయుల అదృష్టం**

**మహిళా శక్తిని గౌరవించడం భారతీయ సంప్రదాయం.. ఆంధ్రప్రదేశ్ విద్య, వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి**

**వికసిత భారత్ కల కాదు - నిజం అవుతోంది.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో వికసిత ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు**

**ఉపరాష్ట్రపతి అయ్యాక తొలి అధికారిక పర్యటన విజయవాడకే.. విజయవాడ ప్రజల ఆతిథ్యం హృదయాన్ని తాకింది**

**కనకదుర్గ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం.. విజయవాడ ఉత్సవ్ కు శ్రీకారం చుట్టిన ఎంపీ కేశినేని శివనాథ్ పై ప్రత్యేక ప్రశంసలు**




విజయవాడ, సెప్టెంబరు 24: విజయవాడ పున్నమి ఘాట్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ %-% 2025 లో ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ గారు పాల్గొని, నగర ప్రజల మనసు హత్తుకునేలా ప్రసంగించారు. ప్రారంభంలో అందరికీ "తెలుగు భాషలో నమస్కారం" చెప్పి తన ప్రసంగాన్ని కొనసాగించిన ఉపరాష్ట్రపతి గారు, తెలుగు భాష అందం, సాహిత్యం, సంగీతం వైభవాన్ని ప్రశంసిస్తూ, "అందమైన తెలుగులో పాడిన పాటలు అద్భుతంగా ఉంటాయి. సాహిత్యభరితంగా, సంగీతభరితంగా ఉండటమే తెలుగు భాషను ప్రత్యేకం చేస్తోంది" అని అన్నారు. విజయవాడ ఉత్సవ్ మరిన్ని దశాబ్దాలు, శతాబ్దాలు కొనసాగాలని ఆకాంక్షించిన ఆయన, నవరాత్రి ఉత్సవాల ప్రత్యేకతను గుర్తుచేశారు. "దేశవ్యాప్తంగా దుర్గా నవరాత్రులు ఎంతో ప్రత్యేకం. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తితో పూజించే సంప్రదాయం భారతీయుల అదృష్టం. ఇది సాంప్రదాయానికి, సంస్కృతికి అద్దం పడుతోంది" అని పేర్కొన్నారు. మహిళా శక్తిని గౌరవించడం భారతీయ సంప్రదాయమని, అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా కొలవడం ద్వారా శక్తి, భక్తి

(మిగతా 2వ పేజీలో)



# 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

**హైదరాబాద్ లో 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' జీసీసీ ప్రారంభం**

**అమెరికా వెలుపల, భారత్ లో మొట్టమొదటిది ఇదే**

**75 మిలియన్ డాలర్ల పెట్టుబడి...3వేల మందికి కొత్తగా ఉద్యోగాలు**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

హైదరాబాద్ : హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు' అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం. ఇది హైదరాబాద్‌కున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం' అని పేర్కొన్నారు. '4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఐటీ, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్,

(మిగతా 2వ పేజీలో)

# 525.36 కోట్లతో మున్నేరుకు రిటైనింగ్ నిర్మాణం

**పనుల ప్రగతిని రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తున్న మంత్రులు పొంగులేటి , తుమ్మల**

**పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం**

**వరంగల్ NIT నిపుణులతో నాణ్యతా పరీక్షలు**

**2 వైపుల సర్వీసు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ**



హైదరాబాద్ సెప్టెంబర్ 24 : ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంకై రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపు కి గురవుతున్నాయి. మారిన వాతా వరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌలిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటున్నవి. రూరల్ మండలంలో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు 757 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రా ంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మున్నేరు రివిట్మెంట్ వాల్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.




# స్థానిక సంస్థల ప్రక్రియ వేగవంతం

**12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు ?**

**ప్రభు త్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జివోను జారీ**

హైదరాబాద్ సెప్టెంబర్ 24 : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటం తో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లే ప్రధాన అంశంగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉంది. ఇక ఎంత మా త్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావడంతో ఆ ప్రక్రియ చివరి అంకానికి చేరింది. రిజర్వేషన్లను తేల్చాల్సిన బాధ్యతను పం చాయతీరాజ్ శాఖకు అప్పగించడంతో ఆ శాఖ దాదాపుగా ఖరారు చేసి ప్రభుత్వానికి మంగళవారం అందజేసినట్లు తెలుస్తోంది. ఇందుకు అవసరమైన క్షేత్రస్థాయి ఏ ర్పాట్లు జరిగిపోయాయి.ఇక రిజర్వేషన్లు కూడా తేలిపోవడంతో జిల్లాల్లో యంత్రాంతం సిద్ధంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీ లు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ సోమవారం రాత్రి వరకు ముమ్మరంగా సాగింది. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు, సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీ రిజర్వేషన్లకు 2024 కుల సర్వే వివరాలను పరిగణనలోకి తీసుకుని ఖరారు చేసినట్లు సమాచారం. దీంతో ప్రభు త్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జివోను జారీ చేస్తుంది. విశ్వసనీయ సమాచారం మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్ల విధానం అమలైతే బీసీలకు 13 జడ్పీ, 237 ఎంపీపీ, జడ్పీటీసీ, 2,421 ఎంపీటీసీ, 5,359 పంచాయతీ స్థానాలు

(మిగతా 2వ పేజీలో)

# భక్తులు ఈ సూచనలు పాటించాలి

## తిరుపతి జిల్లా ఎస్పీ ఏల్. సుబ్బరాయుడు

తిరుపతి : దసరా సెలవులు, లో తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం వుండడంతో జిల్లా ఎస్పీ ఏల్. సుబ్బరాయుడు వీడియో సందేశం ద్వారా ప్రజలకు పలు సూచనలు చేసారు. శ్రీవారి దర్శనం, వాహన సేవలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అలిపిరి నుండి తిరుమల వరకు భద్రతా చర్యలు పటిష్టం చేశారు. చిన్నారుల రక్షణ కోసం

(మిగతా 2వ పేజీలో)






**ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పి గౌరవ్‌రాయ్ ఎదుట**

## లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు

**వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు**

**అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు**

వాయిస్ టుడే
గురువారం,
సెప్టెంబరు 25, 2025

# డిస్కమ్‌పై సర్కార్ కసరత్తు



హైదరాబాద్, సెప్టెంబర్ 24, (వాయిస్ టుడే) : రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థల్లో కీలక మార్పులు రానున్నాయి. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కమ్ లు మాత్రమే కాకుండా%ొ% మరో కొత్త డిస్కమ్ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇదే విషయంపై గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో%ొ% కొత్త డిస్కమ్ ఏర్పాటుపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. తాజాగా అధికారులు పలు ప్రతిపాదనలను సిద్ధం చేయగా%ొ%. సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఇందనశాఖపై సమీక్షించారు. మూడవ డిస్కం ఏర్పాటుకు వీలైనంత తొందరగా పూర్తిస్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సంబంధిత పీపీఏ అలోకేషన్, సిబ్బంది, ఆస్తుల విభజన, బకాయిలు, ఇతర అంశాలపై సూచనలు చేశారు. మంత్రిమండలి ఆమోదం తర్వాత మూడో డిస్కంపై ముందుకు వెళ్లాలని చెప్పారు.రాష్ట్రంలో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్, నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లతో పాటు మరో డిస్కం ఏర్పాటు ప్రతిపాదనలపై ఇంధన శాఖ సిద్ధం చేసిన ప్రాథమిక ప్రణాళికను అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. వ్యవసాయం, మేజర్, మైనర్ లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా, జీహెచ్ఎంసీ పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వినియోగాన్ని కొత్త డిస్కం పరిధిలోకి తేవాలన్న ప్రతిపాదనలను వివరించారు.గ్రేటర్ హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ విధానంపై పలు ప్రతిపాదనలు, డీపీఆర్ తయారీకి సంబంధించిన అంశాలను కూడా ముఖ్యమంత్రికి వివరించారు. వీటితో పాటు కోర్ అర్బన్ రీజియన్‌లో విద్యుత్ సబ్ స్టేషన్లను అధునీకరించే అంశాలను తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంశాలపై కీలక ఆదేశాలిచ్చారు. వచ్చే రెండున్నరేళ్లలో కోర్ అర్బన్ రీజియన్‌లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ పూర్తి చేయాలన్నారు."కోర్ అర్బన్ రీజియన్‌లో ఎక్కడెక్కడ కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉందో గుర్తించాలి. ఓవర్ లోడ్ సమస్య తలెత్తకుండా లోడ్ రీప్లేస్మెంట్ చర్యలు చేపట్టాలి. సబ్ స్టేషన్ సామర్థ్యంకన్నా ఒక్క కనెక్షన్ కూడా ఎక్కువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు."అవసరమైన చోట సబ్ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచుకోవాలి. విద్యుత్ సబ్ స్టేషన్‌లలో అధునాతన సాంకేతికతను ఉపయోగించాలి. విద్యుత్ కేబుళ్లతో పాటు ఇతర కేబుళ్లు సైతం అండర్ గ్రౌండ్ వ్యవస్థను ఉపయోగించుకునేలా ఉండాలి. దీనిపై బెంగుళూరుతో పాటు ఇతర రాష్ట్రాల్లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలి. వచ్చే డిసెంబర్‌లోగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలి" అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు

# 42 శాతం రిజర్వేషన్‌తో కేటాయింపులు

## వ్యూహ రచనల్లో పొలిటికల్ పార్టీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 24, (వాయిస్ టుడే)



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఈ నెలాఖరులోపు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం అఫిడ విట్ దాఖలు చేయాల్సిన గడువు సమీపిస్తుండటంతో ప్రభుత్వం ఎన్నికల కసరత్తును మొదలెట్టింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్నికల నిర్వహణలో భాగంగా జెడ్పిటిసి( జడ్పీ చైర్మన్) ఎంపీటీసీ( ఎంపీపీ) సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్లకు అంతర్గత ఆదేశాలు జారీ చేశారు.బీసీలకు కుల గణన సర్వే ద్వారా నలభై రెండు శాతం, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు 2018 లో కేటాయించిన లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని పలు డైరెక్షన్ల ఆయన సూచించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా జడ్పీ సీఈవో, పంచాయతీ అధికారి, ఎంపీడీఓలు జిల్లా, మండలం, గ్రామాల వారి గా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రిజర్వేషన్లకు సంబంధించింది పూర్తి వివరాలను ఎక్కడ బయటకు ఒక్క కుండ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సీరియస్గా జిల్లా కలెక్టర్ అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల అంశంపై సంబంధిత అధికారులు దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు.జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు మెజార్టీగా మార్పులు చేర్పులు కానున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు, 2024 కులగణన ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా మండలాల వారిగా కులాల జనాభా లెక్కల పై అధికారులు దృష్టి సారించి వివరాలను సేకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో కేటాయించిన రిజర్వేషన్లను 2006, 2013, 2019ను సైతం పరిగణలోకి తీసుకొని రొటేషన్ సిస్టంలో కొత్త రిజర్వేషన్లు జాబితాలను రూపొందిస్తున్నారు. ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% సీట్లు కేటాయించేందుకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆ లెక్కలను పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్లు మార్పులు చేర్పులు చేయనున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో రిజర్వేషన్లను పదేళ్లుగా అమలు చేయాలని జీవో తీసుకొచ్చింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను కాంగ్రెస్ ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసి రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలుకు కార్యచరణ సిద్ధం చేసింది. బీసీ, ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన తర్వాతే మిగిలిన స్థానాలు జనరల్ కేటాయించి.. అందులో మొత్తం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించనుంది. వాళ్ళ లెక్కన జిల్లా వ్యాప్తంగా మొత్తం రిజర్వేషన్ సిస్టం మారుతుంది. దీంతో స్థానిక పోరు ఎన్నికల్లో ఏ గ్రామం, మండలం, జిల్లాలో ఎవరికి రిజర్వేషన్ కేటాయించబడతాయని పలువురు ఆశావహులు ఆసక్తిగా ఎదురుచూపులు చూస్తున్నారు. రాష్ట్రస్థాయిలో పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి జిల్లా జడ్పీ చైర్మన్ల కు రిజర్వేషన్లు ఖరారు చేయగా, జిల్లా స్థాయిలో కలెక్టర్లు జెడ్పిటిసి ఎంపీపీ, ఎంపీటీసీలో స్థానాలకు రిజర్వేషన్లు కేటాయిస్తారు..

# బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం

**నిజామాబాద్, సెప్టెంబర్ 24, (వాయిస్ టుడే)**








బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం చేశారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) సభ్యులకు బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు సంవత్సరానికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని 18 సంవత్సరాలు నిండిన, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేసిన విషయం విధితమే. గత ప్రభుత్వం రేషన్ కార్డులో పేరున్న ప్రతీ మహిళకు రేషన్ డీలర్ల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద అందించిన చీరలు నాణ్యతగా లేవని మహిళలు వీటిని ధరించడం లేదని భావించి కాంగ్రెస్ ప్రభుత్వం గత బతుకమ్మ పండగకు చీరల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసింది.దీంతో ప్రభుత్వంపై మహిళల కొంత వ్యతిరేకత వస్తుందని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఈ పథకాన్ని ఈ ఏడాది కొన సాగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరెలు అందించడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా ఈ పంపిణీ ప్రక్రియను చేపట్టింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.అక్కాచెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక పేరిట చేనేత చీరలను ఇందిరా మహిళ శక్తి పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే డ్రెస్ కోడ్ లో భాగంగా వారికి దసరా పండును పురస్కరించుకొని రెండేసి చీరెలను పంపిణీ చేయాలని నిర్ణ యించింది. నాణ్యత విషయంలో ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది.చీరల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. చీరెలను జిల్లాలోని మండలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో విడతల వారీగా చీరెలు రానున్నాయి. అయితే చీరెలను ఎక్కడ భద్రత పరిచేది స్టాక్ పాయింట్ల వివరాలను ప్రభుత్వం ముందే తెప్పించుకుంది. జిల్లాలోని 7 మండల సమాఖ్యలను చీరలను నిల్వ చేసేందుకు ఎంపిక చేశారు. ఇక్కడి నుంచి మండలాల్లోని స్టాక్ పాయింట్లకు తరలిస్తారు. మండలాల్లో చీరలను నిల్వ చేసే స్టాక్ పాయింట్లను ఇప్పటికే గుర్తించారు. ఇక్కడి నుంచి గ్రామాల వారీగా ఎస్ హెచ్ జీ సభ్యులకు అందించనున్నారు. గతంలో రేషన్ కార్డు ఆధారంగా అందించగా ప్రస్తుతం స్వశక్తి సభ్యుల వారీగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**జిల్లాలో 2 లక్షల కు పైగా మహిళా సంఘాల సభ్యులు..**

ఇప్పటికే జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎన్ని సంఘాలు ఉన్నాయి? ఎంత మంది సభ్యులు ఉన్నారు.? అనే లెక్కలు తీశారు. అంతే గాకుండా మెప్మా సిబ్బందికి పంపిణీ బాధ్యతలను అప్పగించారు. కామారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,79,417 మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో 24,272 మంది సభ్యులు ఉన్నారు. మొత్తం 2,03,689 మంది మహిళా సంఘ సభ్యులు ఉన్నారు.వీరందరికి చీరల పంపిణీ జరగనుంది. డ్రెస్ కోడ్ లో భాగంగా అన్నీ ఒకే రంగుతో ఒకే విధంగా ఉంటాయి. మహిళా సంఘాల సభ్యులకు సంవత్సరానికి రెండేసీ చీరలు పంపిణీ చేస్తారు. కానీ ఈ సారి మాత్రం ప్రస్తుతం ఒక చీర నే పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు చీరలను ఇవ్వడం ఇదే మొదటి సారి. గత సంవత్సరం ఇవ్వలేదుఅంతకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేసేది. మెప్మా సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేస్తారు. మహిళకు రెండు రకాల చీరలను అందిస్తుండగా ఇందులో ఆరున్నర మీటర్ల చీరలు, 9 మీటర్ల చీరలు ఉంటాయి. చీరల పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించనున్న చీరలు చేనేతవి కావడమే కాకుండా చాలా మన్నికగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఒక్కోక్క చీర సుమారు రూ. 800 విలువ ఉంటుందని చెబుతున్నారు.ఎస్ హెచ్ జీ సభ్యులకు పంపిణీ చేసే చీరెలను రాష్ట్రంలోని వరంగల్ జిల్లాతో పాటు కరీనగర్, సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో తయారు చేయించారు. టెస్కో పెట్టిన ఆర్డర్ ప్రకారం ఆ సంస్థ ఇచ్చిన డిజైన్, రంగుల మేరకే చీరలను నేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ ఎంపిక చేసిన డిజైన్లలో చీరలు తయారయ్యాయి. మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు చేయడంతో స్వయం సహాయక సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పి గౌరవ్‌రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు

### వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు

### అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు



దంతెవాడ సెప్టెంబర్ 24 : మావోయిస్టుల ఏరివేత కోసం కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్' చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మావోలు నెమ్మదిగా పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో బుధవారం దంతెవాడ జిల్లా ఎస్పి గౌరవ్ రాయ్ ఎదుట ఏకంగా 71 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు ఉన్నారు. అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం, ప్రభుత్వ పునరావాస విధానం అమలుతో నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజి సుందర్‌రాజ్ తెలిపారు.లొంగిపోయిన మావోలు గతంలో అనేక విధ్వంసక సంఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు ఐజి పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని స్థానిక అధికారులు స్పష్టం చేశారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే తమ ఉద్దేశమని.. జనజీవన స్రవంతిలో కలిసే వారికి ఉపాధి అవకాశఆలు కల్పిస్తామన్నారు.

## 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయి' అని చెప్పారు. 'హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోంది. ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోంది. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుంది' అని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్ఫ్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ హాటెస్ట్ సిటీ, కూల్ పీపుల్

రెండూ లభిస్తాయి అని ఉపరాష్ట్రపతి చెప్పారు. విజయవాడ ప్రత్యేకతపై మాట్లాడుతూ ఆయన, "విజయవాడ హాటెస్ట్ సిటీ, కూల్ పీపుల్. రాబోయే రోజుల్లో విజయవాడ దేశంలోనే అభివృద్ధి చెందిన నగరంగా నిలవబోతోంది" అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై మాట్లాడుతూ, "విద్య, వైద్యం రంగాల్లో రాష్ట్రం ముందుకు సాగుతోంది. వికసిత భారత్ అనేది ఒక కల కాదు, అది నిజం. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తోంది. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య రంగాల్లో కూడా రాష్ట్రం విశేష పురోగతిని సాధిస్తోంది" అని అన్నారు. ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టిన తర్వాత తన మొదటి అధికారిక పర్యటన విజయవాడకే రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఆయన, "విజయవాడలో అద్భుతమైన గౌరవం లభించింది. ఇక్కడి సంప్రదాయాలు, సంస్కృతి దేశానికి గర్వకారణం. కనకదుర్గ అమ్మ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం నిక్షిప్తమై ఉంది" అని భావోద్వేగంగా తెలిపారు. మంత్రులు, అధికారులు అందరూ కలసి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరుతూ, రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక, ఉత్సవ వేదికపై గాయని గీతా మాధురి పాడిన పాటలను ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం, విజయవాడ ఉత్సవ్ లో పాల్గొన్న వేలాది మంది ప్రజల్లో ఉత్సాహాన్ని నింపగా, నగర అభివృద్ధి పై ఆయన విశ్వాసపూర్వక మాటలు హాజరైన వారందరిలో ఆనందాన్ని కలిగించాయి.

## స్థానిక సంస్థల ప్రక్రియ వేగవంతం

కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం అధికారికంగా జీవో వచ్చిన తర్వాత మాత్రమే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక ఎస్సీ, ఎస్టి కులాలకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో 2,345 గ్రామ పంచాయతీలు, 90 జడ్పీటీసీలు, 95 ఎంపీపీలు, 1,011 ఎంపీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ని నిలబెట్టుకునేందుకు వీలుగా బిసిల రిజర్వేషన్లను పెంచేలా ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలోఆమోదించిన బిల్లుపై కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. మరోవైపు హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30 సమీపిస్తుండటంతో ప్రభుత్వం జీవో జారీ చేసి రిజర్వేషన్లను అమలు చేసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని అనుసరిస్తోంది. దీంతో ఈ ప్రక్రియను కొనసాగించేందుకు గడువు పొడిగించాలని హైకోర్టును కోరే యోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో తదితర అంశాలపై రానున్న రెండు మూడు రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారికంగా ప్రకటన వస్తుందని సమాచారం. కాగా మరో వైపు ప్రభుత్వం నుంచి ప్రత్యేక జీవో విడుదలైన తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధంగా ఉంది.

## భక్తులు ఈ సూచనలు పాటించాలి

చైల్డ్ ట్యాగింగ్ సిస్టం అమలుచేస్తున్నారు. భక్తులు తక్కువ లగేజీతో రావాలి, క్యూ పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని అయన అన్నారు. వాహన సేవ సమయంలో చిల్లర నాణేలు విసరరాదు. వాహనాలను కేవలం నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలి. ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఆర్టీసీ, టీటీడీ బస్సులను వినియోగించాలి. మత్తు పదార్థాలు, మద్యం తీసుకొని వస్తే కఠిన చర్యలు తప్పవు. ఘాట్ రోడ్లలో ర్యాష్ డ్రైవింగ్ కఠినంగా నిషేధం. గ్యాలరీల్లో కూర్చుని ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా శ్రీవారి సేవలను ఆరాధించాలని అన్నారు. సోషల్ మీడియాలో నిరాధార ఆరోపణలు, అసభ్య వ్యాఖ్యలు చేయకుండా బాధ్యతతో వాడుకోవాలి. "ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే 112 నంబర్కు కాల్ చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ను సంప్రదించండి. మీ సహకారంతోనే శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించగలుగుతామని ఎస్పీ విజ్ఞప్తి చేశారు....

# పటాన్చెరు కేంద్రంగా రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

**అక్టోబర్ 16, 17, 18 తేదీలలో వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడలు..**

**మూడు రోజులపాటు పటాన్చెరులో క్రీడా సంబరాలు..**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు : మరో మారు రాష్ట్ర స్థాయి క్రీడలకు పటాన్చెరు కేంద్రంగా నిలవబోతోంది. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలను పటాన్చెరు కేంద్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించేందుకు పటాన్చెరు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు సమ్మతించినట్లు ఆయన తెలిపారు. అండర్ 17 బాలుర వాలీబాల్, అండర్ 14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలను అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారులతో పాటు వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది క్రీడలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. వీరందరికి మూడు రోజులపాటు భోజనం, వసతి, బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లను సైతం సొంత నిధులతో జాతీయస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కుంచపు లక్ష్మి, ఎర్రోళ్ళ ఈశ్వరమ్మ, బి. మల్లేశ్వరి, ఎం. రవి కుమార్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద రెండు లక్షల పదివేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మహమ్మద్ చాంద్ పాషా, సంజీవ్, రవి గుప్తా, చోటు, నరేంద్ర సింగ్, నాయక్, రఘు గౌడ్, మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



## పటాన్చెరులో మాదిరి ప్రిథ్వీరాజ్ సతీమణి మాదిరి తన్విశ్రీ స్వరార్చన బృందంతో కలిసి స్వరాలాపన

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు పట్టణంలో ప్రతీ ఏడాది అంగరంగ వైభవంగా జరిగే మహంకాళి సేవా సమితి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమంలో దక్షిణ భారత శాస్త్రీయ సంగీతంలో అపూర్వ స్థానాన్ని సంపాదించిన కర్ణాటక సంగీతాన్ని, మాదిరి ప్రిథ్వీరాజ్ సతీమణి శ్రీమతి మాదిరి తన్విశ్రీ-ప్రిథ్వీరాజ్ స్వరార్చన భక్త బృందంతో కలిసి స్వరాలు, రాగాల మాధుర్యం, లయల సమన్వయం ప్రేక్షకులను పరవశింపజేసి, ఆహ్లాదకరమైన సంగీతానుభూతిని కలిగించాయి. అనంతరం మహంకాళి సేవా సమితి సభ్యులు మరియు మాజీ కార్పొరేటర్ సపానదేవ్ ప్రిథ్వీరాజ్ ని మరియు మాదిరి తన్విశ్రీ ని ఘనంగా సన్మానించారు.

## ఏ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం



జూబ్లీహిల్స్, 24 సెప్టెంబర్ (వాయిస్ టుడే): బోరబండ డివిజన్ పలు బస్తీలలో సికింద్రాబాద్ మాజీ ఎంపీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు పాల్గొని తమ చూపు కంటి పరీక్షలు చూయించుకున్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ బాబా ఫసియుద్దీన్..కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..




## న్యాయవాదుల రక్షణ చట్టాలకై బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం

**- లాయర్స్ పోరం అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**

భువనగిరి(వాయిస్ టుడే ప్రతినిధి):- లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశమైన న్యాయవాదుల సమక్షంలో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ..తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిలభారతీయ న్యాయవాద సంయుక్త ఆదిభక్త మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి న్యాయవాదుల సమస్యలపై పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన న్యాయవాదిగా లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్, అఖిలభారతీయ న్యాయవాద ఆదిభక్త మంచ్ సంస్థల నుంచి న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని, జూనియర్లకు 5000 ఉపకార వేతనాలు ఇవ్వాలని అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ న్యాయవాద సంఘాలు న్యాయవాదుల మద్దతుతో పోరాటాలు నిర్వహిస్తూ ఉన్నాము.ప్రత్యేకంగా న్యాయవాదులకు రక్షణ చట్టాల ఏర్పాటు చేయాలని ఏకైక లక్ష్యంతో బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం.ప్రతి న్యాయవాది 25 ఓట్లు వేసే అవకాశం ఉంది కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటు నాకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే న్యాయవాదుల సమస్యలు పరిష్కరించడం కోసం కృషి చేస్తానని నర్రి స్వామి తెలియజేశారు.



## మీరందించిన విజయం మరింత బాధ్యతను పెంచింది గణేష్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి గణేష్ నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో నెలకొని ఉన్న సమస్యలపై రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పైప్ లైన్ సామర్థ్యం పెంపు, చౌరస్తాలలో హై మాక్స్ వీధి దీపాల ఏర్పాటు, శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల మార్పు, నాలాలలో పేరుకుపోయిన చెత్త తొలగింపు వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గణేష్ నగర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా నా శుభాకాంక్షలు. గత 12 ఏళ్ల కాలంలో గణేష్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మౌలిక వసతులు కల్పించామని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల సామర్థ్యాన్ని అభివృద్ధి పరచాలని, కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూన పారిజాత గౌరీష్, మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహ, ఈఈ లక్ష్మీ గణేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవి, ఎలక్ట్రికల్ ఏఈ రవీందర్, వివిధ విభాగాల అధికారులు, గణేష్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శరత్ కుమార్ గౌడ్, అడ్వైజర్స్ వెంకటయ్య, కృష్ణా రెడ్డి, చంద్ర శేఖర్ గుప్తా, బాలకృష్ణ, కుమార స్వామి, సంజీవ రెడ్డి, రాజేందర్, సాయి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ చారి, ప్రవీణ్ కుమార్ చారి, వైస్ ప్రెసిడెంట్ సోమేష్ పటేల్, రామకృష్ణ పటేల్, శ్యామ్ సుందర్ రావు, నరసింహులు, అశోక్ యాదవ్, జనరల్ సెక్రటరీ సాయి కుమార్, కోశాధికారి బండారి శ్రీనివాస్ పటేల్, నాగ రమ్య, జాయింట్ సెక్రటరీ యుగంధర్ గౌడ్, జ్యోతి రెడ్డి, శ్రీనివాస్ లతో ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు బాపు నరసింహ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు _న్నామని తెలియజేశారు. అనంతరం దుర్గాదేవి ఉత్సవాల భాగంగా నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.



## ఆరోగ్య నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సింహ పూరి కాలనీ విజయచౌక్ నందు ఆరోగ్య నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ.... ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహజ ఆహారానికి ఉన్న ప్రాధాన్యత ఎంతో గొప్పది. నేటి వేగవంతమైన జీవనశైలిలో మనం తీసుకునే ఆహార పదార్థాలు రసాయనాలతో కలిసిపోతూ ఆరోగ్యానికి హానికరం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యకరమైన సహజ ఆహార పదార్థాలు అందించడానికి ఇలాంటి నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా సహజ ఆహార వినియోగం పెరగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రావు, మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కార్యక్రమానికి ముఖ్యతిథిగా పాల్గొన్న కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ బి లో దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో లికెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ లి ముఖ్యతిథిగా పాల్గొని భక్తులకు వడ్డించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రఘు రెడ్డి, గుమస్తా మధుసూదన్, దేవరాజ్, బాలకృష్ణ, వెంకట్, నరసింహ, రాజేష్, మురళీకృష్ణ, ప్రవీణ్, మోటే శ్రీనివాస్ యాదవ్, రమేష్ మంజులకర్, రాకేష్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## జీఎస్టీ తగ్గింపుపై మోడీకి పాలాభిషేకం

జూబ్లీహిల్స్ 24 సెప్టెంబర్ వాయిస్ టుడే) బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం రోజున యూసఫ్ గూడా డివిజన్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం నుండి లేబర్ అడ్డ వరకు ర్యాలీ నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు దసరా దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు చేసినందుకు కృతజ్ఞతగా మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంక దీపక్ రెడ్డి , ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, బరిగెల జ్ఞానేశ్వర్, పులి రామ్మోహన్, ప్రేమ్ కుమార్, బడుగు సతీష్, చంద్రశేఖర్ , సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే
జనగాత్రం - మనగాత్రం
హైదరాబాద్
గురువారం, 25 సెప్టెంబరు 2025



## ఘనంగా చార్మినార్ వద్ద బతుకమ్మ సంబురాలు

### శిల్పారెడ్డికి అభినందనలు తెలిపిన బిజెపి మాజీ డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్

నాచారం (వాయిస్ టుడే):భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద జరిగిన బతుకమ్మ ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల ఆ పార్టీ సీనియర్ నాయకులు, నాచారం డివిజన్ మాజీ అధ్యక్షుడు మల్క ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉప్పల్ లోని శిల్పారెడ్డి నివాసానికి నాచారం భాజపా, మహిళా మోర్చా నేతలు పెద్ద సంఖ్యలో చేరుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతికగా నిలిచే పూల పండుగ బతుకమ్మను జాతీయ పండుగగా గుర్తించేలా కృషి చేయాలని ఆమెకు విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చార్మినార్ వద్ద జరిగిన బతుకమ్మ సంబరాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం పట్ల శిల్పారెడ్డి సంతోషం వ్యక్తం చేసినట్లు ప్రకాష్ వెల్లడించారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ బీజేపీ నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, నవీన్ కుమార్, అనిత రెడ్డి, దయానంద గౌడ్ ,పాదం వెంకటేష్, అభిషేక్ గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, , వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, నవీన్ గౌడ్, సాయి గౌడ్, ఆనంద్ గుప్తా, రాజిరెడ్డి,మాధవి, సబితా, వరలక్ష్మి, హరినాథ్ రెడ్డి, జ్యోతి రెడ్డి, వర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## Zee Telugu న్యూస్ ఛానెల్ అచీవర్స్ అవార్డ్ అందుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత

వాయిస్ టుడే/ యాదగిరి గుట్ట : హైదరాబాదులోని జలవిహార్ లో నిర్వహించిన జీ తెలుగు న్యూస్ ఛానల్ అవార్డ్స్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజాసేవే పరమావధిగా ముందుకు వెళ్తున్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత %ggవవ ువశ్రీబఞ్జబ% న్యూస్ ఛానెల్ వారు అందించిన అచీవర్స్ అవార్డ్ అందుకున్నారు. ప్రజాసేవ హెల్త్ బాగా లేని వాళ్ళకి ఆర్థిక సహాయం చదువుకి డబ్బు లు పేదవారి పెళ్లికి డబ్బులు అందజేయడం. అవార్డు అందుకున్నారు. బిర్లఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత.



## నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చిత్తారమ్మ తల్లి ఆలయంలో మూడవ రోజు శ్రీ గాయత్రీ దేవి పూజ, హెూమం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి ఆలయంలో మూడవ రోజు శ్రీ గాయత్రీ దేవి పూజ, హెూమం అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు, మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, తీగల కృష్ణారావు, అంకెనపల్లి రాము, చేరుకుల రాజు యాదవ్, అరిగే శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పలు అమ్మవారి మండపాలను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు మరియు MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్, గొల్ల బస్తి, గోనెమ్మ బస్తి, జెపి కాలనీ, గౌతమ్ నగర్, ఇస్నాపూర్ ప్రాంతాలలోని శ్రీదుర్గామాత మండపాలను బీఆర్ఎస్ నాయకులు మరియు MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యంగా, ఐశ్వర్యంతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.



# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



జూబ్లీహిల్స్ 24 సెప్టెంబర్ (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

203 నుండి 216 బూత్ ల ఇంచార్జీ,తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గారి ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ డివిజన్ అధ్యక్షులు మనోజ్ గారి అధ్యక్షతన జూబ్లీహిల్స్ జవహర్ నగర్ లోని 203 నుండి 216 బూత్ కమిటీ సభ్యుల సమావేశాన్ని కళ్యాణ్ నగర్ లో గల ముగ్ధ బ్యాంకెట్ హాల్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. జరగబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచేందుకు కార్యకర్తలకు దిశా నిర్దేశాన్ని చేశారు. ప్రజలకు దగ్గరగా ఉండి వారి సమస్యలను తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు. బూత్ కమిటీలలో యువతకు అవకాశం కల్పించాలని,సీనియర్ నాయకులు పార్టీ గెలుపుకోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే తప్ప జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కనబడడం లేదని అన్నారు. పదేళ్ల పాలనలో బీ ఆర్ ఎస్ పార్టీ వల్ల జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని అన్నారు. సొంత పార్టీ కార్యకర్తలకే కండువాలు కప్పి భారీగా పార్టీలో చేరికలు అంటూ ఫోటోలు తీసుకొని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం విడ్డూరమని హెగ్దేవ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల పై చాలా ఆసక్తిగా ఉన్నారని,పార్టీ సలహాలు సూచనలతో స్థానిక నాయకులు ముందుకు వెళ్లాలని తెలిపారు. చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. బూత్ లలో గుర్తించిన సమస్యలను అతి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మన్నెం మోహన్ రెడ్డి ,కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్దలకాలంగా కలగానే మిగిలిపోయిన దిల్ కుష్ నగర్ వాసుల కలసాకారం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి బాలానగర్ డివిజన్ పరిధి దిల్కుష్ నగర్ లో మహిళా మండలి బిల్డింగ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించు కున్నామని, దశాబ్దలకాలంగా కలగానే మిగిలిపోయిన దిల్ కుష్ నగర్ వాసుల ప్రధానంగా మెయిన్ రోడ్డు నిర్మాణం.. అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజ్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలను పూర్తి చేసుకోగలిగామని.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా ముందుకు పడటం లేదని.. ప్రజలు ఇప్పటికే కేసీఆర్ పరిపాలన గుర్తు చేసుకుంటూ తిరిగి మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతో ఉన్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ ఇంద్రజాలికుడు సామల వేణుకు అమెరికాలో ప్రత్యేక సన్మానం

న్యూ జెర్సీ.. ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ) :- హైదరాబాదుకు చెందిన ప్రఖ్యాత అంతర్జాతీయ ఇంద్రజాలికుడు,ఇల్యూషనిస్ట్ సామల వేణుకు అమెరికాలోని హడ్సన్ కౌంటీ కమిషనర్ విలియం ఓ'డీ ఆ ప్రత్యేక అభినందన పత్రం( ప్రోక్లమిటేషన్) సమర్పించారు. ఆయన 40 ఏళ్లకు పైగా సామాజిక, సాంస్కృతిక, కళలు మరియు వినోద రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. అదేవిధంగా కెర్నీ మేయర్ క్యారల్ జీన్ డాయిల్ మరియు న్యూ జెర్సీ సిటీ కౌన్సిల్ అధ్యక్షురాలు జాయిస్ వాటర్‌మ్యాన్ లు సామల వేణు కు ప్రత్యేక సిటేషన్ సమర్పించి ఆయన ప్రతిభను సన్మానించారు.ఈ కార్యక్రమం న్యూ జెర్సీ సిటీ మేయర్ ఆఫీస్ లో నిర్వహించబడింది. పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు ఈ వేడుకకు హాజరయ్యారు. సామల వేణు 40 ఏళ్ల కృషి, సామాజిక, సాంస్కృతిక, కళా, వినోద రంగాలలో చేసిన సేవలను గుర్తిస్తూ ఈ సన్మానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ దిచిపల్లి,సామాజిక కార్యకర్త అర్జుమంద్ జువేరియా( ఎన్ జే) మాధవి సామల పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి ):- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం యాదగిరిగుట్ట మండలం మసాయి పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులనుపరిశీలించిన జిల్లా కలెక్టర్... గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి. మంజూరు అయినంత వరకు ఇండ్లు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయ, వాటి బిల్లుకు కూడా వెంటనే పడుతున్నాయా లేవా కూడా చూసుకోవాలి అని గ్రామ పంచాయతీ సెక్రటరీ, హౌసింగ్ ఏఈ ని అడిగారు.ఇందిరమ్మ ఇండ్ల లభిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇస్తుందా లేదా , ఇటుక,స్టీల,తక్కువ రేటు కి ఇప్పించాలని జిల్లా వ్యాప్తంగా చెప్పాము. అని అన్నారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు తో రేషన్ కార్డ్ లో పేర్లు ఎక్కడివి ఉంటే నమోదు చేయించారా. రేషన్ షాప్ లో సన్న బియ్యం తెచ్చుకున్నారా, ఉచిత కరెంటు వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు.కొత్తగా రేషన్ కార్డ్ లో పేర్లు నమోదుచేయించాం,చేయించిన తరవాత నెల నుండి సన్న బియ్యం తెచ్చుకున్నాం . అవే తింటున్నాం .కరెంటు కూడా జీరో బిల్లు వస్తుంది. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు అయింది , ఇంటి పనులు కూడా త్వరగా పూర్తి చేసుకుంటున్నాం.త్వరలో గృహప్రవేశం కూడా చేసుకోవాలి.చాలా సంతోషంగా ఉంది. ఇళ్లు కట్టుకోవాలి అని మా 20 ఏండ్ల కల నెరవేరింది అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## మరో రెండు మూడు రోజుల్లో కబ్రస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణం పనులు పూర్తి

### - యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఇండియన్ క్రానికల్..( సెప్టెంబర్ 24) :- మొన్న కురిసిన అకాల వర్షానికి నేపథ్యంలో భువనగిరి పట్టణానికి సంబంధించిన కబ్రస్తాన్ పహారి గోడ కూలిపోవడం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. దాని దృష్టిలో ఉంచుకొని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ వాళ్లు వారం రోజుల నుండి గోడలను నిర్మాణం చేస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో గోడలు కట్టడం పూర్తి చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.





# ఘనంగా కెనడాలో జీఎంఏ మున్నూరు కాపు

# కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం

**బ్రాంప్టన్‌లో మొదటిసారి కుటుంబాలను ఒక వేదికపైకి తెచ్చిన కార్యక్రమం.. నవీన్ ఆకుల, వేణు రోకండ్ల, డా. గిరి పొన్నం, ప్రవీణ్ సామల**

హైదరాబాద్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): కెనడాలోని మున్నూరు కాపు సమాజాన్ని ఒక్క వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్వహించిన మొట్టమొదటి కుటుంబ సమ్మేళనం ఘనవిజయాన్ని సాధించింది. తక్కువ కాలంలో ప్రణాళిక చేసినప్పటికీ, సుమారు వందమందికి పైగా సభ్యులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుక సెప్టెంబర్ 20న బ్రాంప్టన్‌లోని కాసీ క్యాంప్‌బెల్ కమ్యూనిటీ సెంటర్‌లో జరిగింది. నవీన్ ఆకుల, వేణు రోకండ్ల, డా. గిరి పొన్నం, ప్రవీణ్ సామలల కృషితో ఈ సమ్మేళనం విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ వేదిక ద్వారా కుటుంబాలు ఒకరినొకరు కలుసుకోవడమే కాకుండా, పిల్లల ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించాం. ఊహించిన దానికంటే ఎక్కువ మంది పాల్గొనడం మాకు ఆనందం కలిగించింది. ఇకపై పెద్ద ఎత్తున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమాజ బలోపేతానికి నిరంతరం సహకరించినందుకు డా. గిరి పొన్నంకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ వేడుకలో పాల్గొన్న పలువురు సభ్యులు వలస జీవితంలోని సవాళ్లను కూడా పంచుకున్నారు. కొత్త దేశంలో స్థిరపడే క్రమంలో ఉద్యోగ అవకాశాలు పొందడం, వృత్తి పరమైన గుర్తింపు దక్కించుకోవడం, అక్కడి చట్టాలు, నియమాలకు అలవాటు కావడం చాలా కష్టమని వారు తెలిపారు. ముఖ్యంగా కొత్తగా వచ్చిన కుటుంబాలు ఇళ్ల అద్దె, పిల్లల విద్య ఖర్చులు, వైద్య సేవల కోసం ఎదురయ్యే ఇబ్బందులతో ఇరుక్కుపోతున్నామని కొందరు సభ్యులు వాపోయారు. మరోవైపు, పిల్లలు ఇంగ్లీష్, ఫ్రెంచ్ విద్యా విధానానికి త్వరగా అలవాటు పడుతున్నప్పటికీ, తెలుగు భాషా బోధన, స్వదేశీ సంస్కృతి పరిరక్షణ పెద్ద సవాలు అవుతోందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. పిల్లలు మన మూలాలను మరిచిపోకుండా ఉండేందుకు ఇలాంటి సమ్మేళనాలు అత్యవసరమని, వలసవాసుల్లో కొందరు ఒంటరితనంతో బాధపడుతున్నారని, కమ్యూనిటీ బలమైన నెట్‌వర్క్‌గానే కాక, ఒక కుటుంబంలా ఉంటే ఆ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



అదేవిధంగా ఈ సమావేశం కేవలం సాంస్కృతిక సమాగమమే కాకుండా, సమస్యలను పంచుకునే వేదిక కూడా లభించిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో వృత్తి మార్గదర్శక శిబిరాలు, విద్యా సహాయ కార్యక్రమాలు, భాషా తరగతులు నిర్వహించే దిశగా ప్రయత్నాలు చేస్తామని వెల్లడించారు. సభ్యుల ఏకమత్యంతో ఈ సమాజం కెనడాలో మరింత బలంగా ఎదిగి, తమ సాంస్కృతిక వారసత్వాన్ని తరతరాలకు అందించేలా పని చేస్తామని నిర్వాహకులు నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



భువనగిరి పట్టణంలోని జగదేపూర్ చౌరస్తా వద్ద అల్తాఫ్ మొబైల్ & సేల్స్ అండ్ సర్వీస్ సెంటర్ ని ప్రారంభించిన యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ద అవేస్ చిస్తి తదితరుల దృశ్యం. - భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్



సిరిసిల్ల, వాయిస్ టుడే (సెప్టెంబర్ 24) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కు చెందిన వడ్లూరి రచన అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి 2,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. ఎల్‌ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు.

## రాజన్న ఆలయానికి రూ.1,00,116 విరాళం



వాయిస్ టుడే (సెప్టెంబర్ 24 )రాజన్న సిరిసిల్ల జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు కొత్తపెల్లి సత్య నారాయణ రూ. 1,00,116 విరాళంగా అందించారు. జగిత్యాల జిల్లా బ్రాహ్మణవాడకు చెందిన సత్యనారాయణ ఈ విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయానికి అందజేశారు.

## శివ కేశవ కళ్యాణ మహోత్సవం కార్యక్రమం



వాయిస్ టుడే (సెప్టెంబర్ 24) రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో శివకేశవ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, ఆలయ కమిటీ సభ్యులు చిరు సన్మానం చేశారు.కార్యక్రమంలో సత్యంరేడ్డి సత్యం,రాకేష్ ,హన్మంత్, రమేష్ రేడ్డి కొంపల్లి రాజేందర్, సిరిసిల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

వాయిస్ టుడే (సెప్టెంబర్ 24) రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో కొనరావుపేట మండల పరిధిలో 18 లక్షల 31 వేల విలువైన 52 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## రామాజీపేట్‌లో కుంకుమ పూజ

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం రామాజీ పేట గ్రామంలో దేవీ శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగ జరుతాయి గత 3 సంవత్సరాల నుండి నిరంతరాయంగా శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో నవ రాత్రులు తొమ్మిది రూపాలలో దర్శనమిచ్చే నవదుర్గలుగా, పదవ రోజున రాజరాజేశ్వరి అమ్మవారి గా భక్తజనులకు విజయాలను ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను ప్రసాదించే మాతగా పూజలు జరుగుతాయి అమ్మవారి అర్చన అమ్మవారి వస్త్రాలంకరణ నిత్య దూప దీప లు క్రమ తప్పకుండా ఉంటాయి మహిమాన్విత శక్తి స్వరూపిణి భక్తులు గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా మూడవరోజు అన్నపూర్ణ దేవిగా దర్శన మివ్వగా పురోహితులు చెరుకు రాజేశ్వర శర్మ వేదమంత్రాలతో మాతలచే సామూహిక కుంకు మార్చనఅన్నప్రసాద ఈ కార్యక్రమంలో ,నిర్వాహకులు శ్రీ దుర్గాదేవి సేవా సమితి కమిటీ భక్తులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 25 సెప్టెంబరు 2025

# 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

## సీఎండీ ఎన్.బలరామ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 24: సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి – 1 గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31 అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి–1 గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.



ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) , ఐ ఆర్ & పి ఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు.

ఏరియాల వారీగా: రామగుండం–2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి–1 గా క్రమబద్ధీకరించటం జరుగుతుంది. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం–3 %డ% అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం–1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి–1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మీటర్లు మంజూరు చేయాలి

### – మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్( వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరి లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.బుధవారం రాయికల్ పట్టణం పర్యటనలో భాగంగా ఇందిరమ్మ లబ్ధిదారులు తాము ఇంటి నిర్మాణం చేపడుతున్నామని విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోగా విద్యుత్ శాఖ అధికారులు ఆంక్షలు పెడుతున్నారని విద్యుత్ మీటర్ల మంజూరు చేయించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాజీమంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సత్వరం స్పందించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంబంధిత జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారి సుదర్శనం,రాయికల్ విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తో చరవాణిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విద్యుత్ మీటర్ల సమస్యను అడిగి తెలుసుకున్నారు.నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విద్యుత్ మీటర్ల మంజూరుకై నిబంధనలలో సడలింపుతో అర్హులైన వాళ్లకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,షాకీర్,బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్,రాకేష్,సింగని రమేష్,రాజారెడ్డి,కొమ్ముల ఆదిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి,కొత్తపెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## కుమ్మరిపల్లిలో దుర్గామాత తెప్పోత్సవం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం కుమ్మరి పల్లి గ్రామంలోని నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉచ్చ మూర్తులకు అర్చకులు రాంగోపాల్ ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు. మహిళలు మంగళహారతితో అమ్మవారికి పూజలు నిర్వహించారు



## తల్లులకు పోషక ఆహారంపై అవగాహన సదస్సు

వాయిస్ టుడే (సెప్టెంబర్ 24) రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని జయవరం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా తల్లులకు పోషకాహారం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముగ్గురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజ%శీ% మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు, ఎక్కువ తీసుకోవాలని, ఉప్పు, నూనె, చక్కర తక్కువ వాడాలని సూచించారు.



## పేదవారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దేవేంద్రం - కాంగ్రెస్ నాయకులు...

ముదిగొండ మండలం సెప్టెంబర్ 24 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం సువర్ణపురం మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం సిఫారసు మేరకు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామంలోని లబ్ధిదారులు వీరంశెట్టి సుజాత 55 వేలు,వినుకొండ నాగేంద్రబాబు 25 వేల రూపాయల చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, ప్రజాపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని ఈ సందర్భంగా అన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో ముదిగొండ మండల సేవాదళ్ అధ్యక్షులు జెట్టి వినోద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వరరావు, చెరుకూరి రామయ్య, పాల్గొన్నారు.

## మైనర్లకు బైకులు ఇస్తే ప్రమాదాలు

### ట్రాఫిక్ ఎస్ఐ రాజు హెచ్చరిక



వాయిస్ టుడే (సెప్టెంబర్ 24) రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని,వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ మైనర్లకు బైకులు ఇస్తే ప్రమాదాలు జరిగి అవకాశం ఉందని వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చుని. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



## వేములవాడ కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి

వాయిస్ టుడే (సెప్టెంబర్ 24) రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ కోర్టు ఆవరణలో బుధవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళ న్యాయవాదులు జ్యుడిషల్ సిబ్బంది తో కలిసి జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ దేవుళ్లను పూలతో పూజిస్తాము, కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, మహిళా న్యాయవాదులు కొడిమ్యాల సంగీత, జక్కుల పద్మ, తమిరి అన్నపూర్ణ, మొగిలి సుజాత, బూర సరిత, మమత, నక్క వేద జ్యుడిషల్ మహిళా సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.



## సిజిఐ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 25 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని మాలపల్లె గ్రామపంచాయతీలో స్వచ్ఛహిత సేవా కార్యక్రమంలో భాగంగా సహస్ స్వచ్ఛంద సేవ సంస్థ వారు సి.జి.ఐ.వారి సౌజన్యంతో ఘన వ్యర్థాల నిర్వహణపై సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామపంచాయతీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ చెత్త వేరు చేయడం అనే అంశంపై ఫ్లిప్చార్ట్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వివరిస్తూ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా గ్రామ సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి వారి ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నడిచెప్తా పొడి చెత్త ప్రమాదకరమైన చెత్త సాంకేతిక పరికరాలు చెత్త వీరు చేసి ఇవ్వడం వల్ల అనేక లాభాలు ఉంటాయని భావించారు. అంతేకాకుండా చెత్తను వేరు చేసి ఇవ్వడం వల్ల తడి చెపుతున్న ఎరువులుగా పొడి చెత్తను రీసైక్లింగ్ గా చేసి పర్యావరణాన్ని కాపాడవచ్చు అని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన మరియు గ్రామపంచాయతీ ఆశా వర్కర్, గ్రామ ప్రజలు సహాస్ స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ ఇటికాల చిన్న మరియు ఫీల్డ్ సూపర్వైజర్స్ శశాంక్ సంపత్ వినీత్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## ముదిగొండలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ముదిగొండ మండలం సెప్టెంబర్ 24 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మరియు విద్యుత్, ప్రణాళిక శాఖమాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల కేంద్రమైన ముదిగొండ కి చెందిన పుల్లయ్య 60,000, చింతల వెంకయ్య 50,000, బూడిగే ఉపేందర్ 60,000, సత్తి బూరయ్య 26, 000, గుమ్మడిదడ సత్యనారాయణ, 34,000, బుర్ర ఉపేంద్రమ్మ 25,000, తెరాల నాగేశ్వరావు 20,000, ఒర్సు రాజకుమార్ 15,000, బలంతు సీత 15,000, కొదుమూరి, వెంకటేశ్వర్లు 60,000, కోదుమూరి వెంకటేశ్వర్లు 10,000, కాకునూరి మొగిలి 30,000, చిర్ర వెంకటేశ్వర్లు 30,000, షేక్ మీరం బీ 26,000లకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును ఆయనకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు ఉసికల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్, షేక్ నాగుల్ మీరా, కాంగ్రెస్ గ్రామ నాయకులు హరి కృష్ణ, కొమ్ము నరసింహారావు, వీర్ల ముధాకర్, టీడీపీ మండల నాయకులు మాదాల శ్రీనివాస్, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు రామారావు తదితరులు పాల్గొన్నారు.



## రుద్రవరంలో" ఓటు చోరీ"కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే (సెప్టెంబర్ 24) రాజన్న సిరిసిల్ల జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ గారి ఆదేశాల మేరకు వేములవాడ అర్బన్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి ఆధ్వర్యంలో రుద్రవరం గ్రామంలో "ఓటు చోరీ" కార్యక్రమాన్ని నిర్వహించారు.లోక్సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారి ఆలోచనల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శీనన్న నాయకత్వంలో ఈరోజు వేములవాడ అర్బన్ రుద్రవరం గ్రామంలో 211, 212 బూత్లలో గడప గడపకు వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించారు. మరణించిన ఓటర్ల పేర్లు, రెండుసార్లు నమోదైన ఓటర్లు, ఇంటి నెంబర్ లేని వారి ఓట్లు,తప్పు ఓటర్ నంబర్లు వంటి అంశాలను గుర్తించి రికార్డు చేశారు. రాహుల్ గాంధీ గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటు చోరీ అనే కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో నిర్వహించి బిజెపి పార్టీ చేసిన మోసాన్ని ప్రజలకు వివరిస్తామని అన్నారు.

## అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తేవడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్–24 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సుల్తానాబాద్ పట్టణం మండలానికి చెందిన తొంభై ఆరు మంది లబ్ధిదారులకు తొంభై ఆరు లక్షల పదకొండు వేల నూట ముప్పై ఆరు రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం పది లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, మానేరు నుండి ఇసుక పంపిణీ సులభతరం, లారీలో ఇసుక తరలింపు నిలిపివేసి భూగర్భ జలాల పెంపుకు రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డిప్యూటీ తహసిల్దార్ రాకేష్ , మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,వేగోళం అబ్బయ్య గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్,బిరుదు కృష్ణ, దుగ్యాల సంతోష్ రావు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పన్నాల రాములు, అజయ్ గౌడ్, అమిరి శెట్టి రాజలింగం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# గంజాయి తాగుతూ అమ్మడానికి ప్రయత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 25 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ముగ్గురు వ్యక్తులు గంజాయి తాగుతూ అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని సమాచారంతో సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు హుస్నాబాద్ పోలీసులు కలిసి నిందితులను పట్టుకున్నారు

నిందితుల వివరాలు

1 చుక్క అనిల్ తండ్రి మైపాల్, వయస్సు 24 సంవత్సరములు, నివాసం డబుల్ బెడ్ రూమ్ హుస్నాబాద్ పట్టణం.

2 బూర్ల రాకేష్ తండ్రి రాజేంద్రప్రసాద్, వయస్సు 24 సంవత్సరాలు, నివాసం బాలాజీ నగర్ హుస్నాబాద్ పట్టణం.

3 మదన అభినయ్ తండ్రి కరుణ వరప్రసాద్, వయస్సు 19 సంవత్సరాలు, నివాసం డబుల్ బెడ్ రూమ్ హుస్నాబాద్ పట్టణం.

4 వంశీ, నివాసం కరీంనగర్ ( పరారీలో ఉన్నాడు)

నిందితుని వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు

200 గ్రాముల గంజాయి స్వాధీనం

3 మొబైల్ ఫోన్లు

హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ కేసు వివరాలు తెలియపరుస్తూ పై నిందితులు ఈరోజు హుస్నాబాద్ పట్టణం మహ్మదాపూర్ రోడ్డులో గంజాయి సేవిస్తూ ఇతరులకు విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, సిబ్బందితో కలిసి వెళ్లి పై ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా పరారీలో ఉన్న నిందితుని వద్ద నుండి కొనుగోలు చేసుకుని వచ్చినామని తెలుపగా పై నిందితుల వద్ద నుండి పై వస్తువులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో మరియు హోటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు లేదా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447, లకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సాగర్ జలాశయానికి కృష్ణమ్మ పరవళ్ళు

**ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

**జలాశయం నీటిమట్టం 586.70 అడుగులు**

**రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో 3,67,061 క్యూసెక్కులు**

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 24 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది,బుధవారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3,67,061 క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టుకు వచ్చి చేరుతుంది,సాగర్ ప్రాజెక్టు అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి 3,20,494 క్యూసెక్కుల నీరు,విడుదల చేస్తున్నారు, ఇందులో 8 గేట్లు ఐదు అడుగులు,18 పది అడుగుల ఎత్తు విడుదల చేశారు,జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం586.70 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 303.9495,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 2,765,క్యూసెక్కులు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,683, క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 18,00,క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 3,67,061,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.




## విద్యార్థులు సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

**ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్**

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 24 : విద్యార్థులు సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్ సూచించారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగార్జునసాగర్ నందు నిర్వహించిన జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు చిన్నతనం నుండి సేవా దృక్పథాన్ని పెంపొందించుకొని బావి భారతాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. సాంకేతిక సాంకేతికంగా భారతదేశ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. కానీ మంచి కోసం వినియోగించే వినియోగించాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని చెడు పనులకు వినియోగించుకొని ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన వివరించారు. సాంకేతిక రంగంలో అందరికీ అనుభవాలు లేకపోవడం వల్ల కొద్దిపాటి సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రజలు డబ్బులు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం పతాకాన్ని ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు చింతపల్లివెంకటయ్య ,ప్రసన్నలక్ష్మి ,అధ్యాపకులు సతీష్ చంద్ర,, గోపాలకృష్ణ , సైదమ్మ , ఉపేంద్ర చారి,జనార్ధన్, శంకర్ రవీందర్ నాయక్, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ప్రధానాచార్యులుగా ఎంపికైన రాజశేఖర్ ని విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## రాయికల్ నవదుర్గ సేవాసమితి ఏర్పాటు చేసిన దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి



రాయికల్ వాయిస్ టుడే సెప్టెంబర్ 25: జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో నవాదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో మాజీమంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ లోకాలను ఏలే తల్లి అమ్మ అలాంటి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్న నవాదుర్గ సేవసమితి వారు ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుతున్నందుకు నవాదుర్గ సేవా సమితి సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపీ రాజరెడ్డి, ఆలయ చైర్మన్ దాసరి గంగధర్,మండల్ ప్రదాన కార్యదర్శి గుర్రం మహేందర్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,తలారి రాజేష్,కడకుంట్ల నరేష్ బొమ్మకంటి నవీన్,భూక్య రాకేష్ ,దువ్వాక రాజరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్ మరియు నవాదుర్గ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు




## మొయినాబాద్ మున్సిపల్ కార్మికులకు జి ఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

**సిఐ టియు జిల్లా ఉపాధ్యక్షులు జె. రుద్రకుమార్, అల్లి దేవేందర్**

చేవెళ్ల...సెప్టెంబర్ 24(వాయిస్ టుడే)తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ ఆఫీస్ ముందు మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జె.రుద్రకుమార్, అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపల్ ఏర్పడి దాదాపు 9 నెలలు గడుస్తున్న కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించడం లో మొయినాబాద్ మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కార్మికులకు మున్సిపల్ చట్టాల ప్రకారం వేతనాలు, యూనిఫార్మ్, గుర్తింపు కార్డులు తదితర బెనిఫిట్స్ అన్ని కల్పించాలని, లేనిపక్షంలో విధులు బహిష్కరించి నిరవధికంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ సిఐటియు ట్రాన్స్పోర్ట్ యూనియన్ అజీజ్ నగర్ అధ్యక్షులు దప్పు మహేందర్, సిఐటియు నాయకులు మేకల అశోక్ నాగేష్ గౌడ్ మున్సిపల్ యూనియన్ నాయకులు రత్నం సుధాకర్ సురేష్ కొమ్ము కృష్ణ జగన్ ఏసు నరసింహా వెంకటేష్ ప్రమీల కృష్ణవేణి మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-24 వాయిస్ టుడే: బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు సంబంధించి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, పట్టణ పరిధిలోని బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించి,ఎలాంటి ఆటు పోటు లేకుండా పండుగ వాతావరణాన్ని ప్రశాంతంగా జరుపుకునేలాగా ఏర్పాట్లు సమకూరుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు రాజ్ కుమార్ శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు సన్నాహక చర్యలు

**పద్మశాలీల ఆధ్వర్యంలో సమావేశం**

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 24 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తన పదవిని యావదాస్తిని తృణప్రాయంగా వదిలివేసి రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా ఉద్యమించిన ఉద్యమ కెరటం కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జిల్లా నడి బొడ్డున ఏర్పాటు చేసేందుకు పద్మశాలీలు సన్నాహక ఏర్పాట్లను చేపట్టారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, మున్సిపల్ పరిధిలోని సుల్తానాబాద్ ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో పద్మశాలీల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. పద్మశాలీల ముద్దుబిడ్డ దాసరి ఉష ఆధ్వర్యంలో ఈ నెల 27న కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని కమాన్ చౌరస్తాలో కొండ లక్ష్మణ్ బాపూజీ నిలువెత్తు కాంసా విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు దాసరి ఉష ముందుకు రావడంతో జిల్లాలోని పద్మశాలీలందరూ ఐక్యంగా సమావేశమై విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఉద్యమ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ నీ ప్రతి పద్మశాలి ఆదర్శంగా తీసుకోవాలని లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పద్మశాలీలు తీర్మానించారు జిల్లాలోని అన్ని గ్రామాల పద్మశాలీలు ఈనెల 27న పెద్దపెల్లి లో నిర్వహించే భూమి పూజకు హాజరుకావాలని కనీ విని ఎరుగని రీతిలో పద్మశాలీలు హాజరై ఐక్యతను చాటి కొండా లక్ష్మణ్ ఆశయంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నేతలు పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు పెగడ చందు, పద్మశాలి సంఘం నేతలు పెగడ పరశురాములు, ఆడెపు అంబదాస్, కొండ సత్యనారాయణ, తుమ్మ రాజ్ కుమార్, ఎల్లే శివ, తిరుమల్ దాస్, చిరంజీవి, నందయ్య, మురళి, శ్రీనివాస్, ఎల్లే మహేందర్, లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆదివరాహవతారంలో భక్తులకు దర్శనం

మఖ్తల్ సెప్టెంబర్ 24 వాయిస్ టుడే ప్రతినిధి: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలలో 3వ రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆదివరాహవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి ఆలయ అర్చకులు తెల్లవారుజామున పంచామృతాభిషేకం తులసి అర్చన నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామున నుండి ఆలయానికి పోటెత్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండపవాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. స్వామి వారి ఊరేగింపు సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శంకర్ పల్లి మున్సిపల్ ఫతేపూర్ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్

చేవెళ్ల...సెప్టెంబర్ 24(వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు ఫతేపూర్ దుర్గమ్మ ఆలయంలో సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై శ్రీశైలం అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ జొన్నాడ రాములు సీఐ, ఎస్ఐలను అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లికి మల్లికార్జున్ ముత్య అప్పాజీ స్వామీజీ

చేవెళ్ల... సెప్టెంబర్ 24(వాయిస్ టుడే) శంకర్‌పల్లి పట్టణానికి బుధవారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లికార్జున్ ముత్య అప్పాజీ స్వామీజీ ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేశారు. అప్పాజీ వస్తున్న సమాచారం తెలుసుకున్న పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో ఆయనను చూడడానికి వచ్చి, ఆయనతో ఫోటోలు దిగి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఆరోగ్య బ్రాండ్లతో ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్



## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

**కొత్తగూడెం లో భారీ ర్యాలీ సభ**

**అధికంగా హాజరైన ఆదివాసీలు**

**ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో లంబాడీల ను తొలగించాలి**

**సనప కోటేశ్వర రావు (తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు)**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 25: బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకాశం స్టేడియం నుండి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి పోస్టాఫీసు,బస్టాండ్ మీదుగా కొత్తగూడెం క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కొత్తగూడెం క్లబ్ లో సభను నిర్వహించారు ఆదివాసీ అన్ని సంఘాల అధ్యర్యంలో ఈ కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగింది. దీనిలో ముఖ్యంగాలంబాడా నాయకులు మీరు ఏది ఐన ఉంటే సుప్రీమ్ కోర్టు లో చూసుకోవాలని మా నాయకులను భయపెట్టడం మానుకోవాలని సూచించారు . అలాగే లంబాడా తొలగింపు విషయం లొ ఆదివాసీలు ప్రతి గుడా న్ని చైతన్య పరుస్తూ దొర, పటేల్, ఆధ్వర్యంలో జోడెన్ ఘాట్ యుద్ధ క్షత్రలుగా మార్చటానికి అన్ని ఆదివాసీ సంఘాలు ఐక్య%శీ%గా ఉండి లంబాడీల ను తొలగించాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రం లో భారీ భారీ ర్యాలీ నిర్వహించి అధిక జనాభాతో ర్యాలి సభను విజయవంతం చేసిన నారు.ఆదివాసీ ఆర్టికల్ 342 ప్రకారం లంబాడీలు ఎస్టి జాబితాలో కలపలేదు అని వారు ఆదివాసీ రిజర్వేషన్లు చోరీ చేస్తున్నారని , ఆదివాసీలకు అందాల్సిన ఉద్యోగాలు కేవలం లంబాడీలు దోచుక పోతున్నారని వారికి ఎస్టి హెూదా వర్తించదని అన్నారు. సోయం బాబూరావు , తెల్లం వెంకట్రావ్ కు ఆదివాసీ అన్ని సంఘాలు అండగా ఉంటాయని ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో దరబోయిన రమేష్,(తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి),ఈసల సురేష్ (ఏ.ఎస్.పి) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బట్టు కనక రాజు, కల్లూరి జయబాబు,బడిసా మోహన్,కోడెం సీత, శెట్టిపల్లి శ్రీను, సోయం కన్నారాజు, బచ్చాల వేంకటేశ్వర్లు , కల్తీ రాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## కోట్లు విలువచేసే పార్క్ స్థలం కబ్జా

**తనకు స్థలం దక్కలేదన్న అక్కసుతో కోర్టును ఆశ్రయిస్తున్న ప్రతాప్ సింగ్.**

**పార్కు కబ్జాను అడ్డుకోవాలని కమిషనర్ కి వినతి పత్రం అందజేత.**

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 24 మేడిపల్లి : పీర్జాదికూడా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓం విహార్ కాలనీలో సుమారు 700 గజాల స్థలాన్ని పార్కు పక్కనే నివసిస్తున్న ప్రతాప్ సింగ్ కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నాడని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు గుండెబోయిన అయోధ్య యాదవ్, బుచ్చిరెడ్డి, మాట్లాడుతూ 2018లో ఏర్పాటు చేసుకున్న కమిటీలో తాను అధ్యక్షునిగా కొనసాగుతూ ఇప్పటివరకు కమిటీ నిబంధనల ప్రకారం ఎలాంటి నిబంధనలు పాటించకుండా,కమిటీ సభ్యులను సంప్రదించకుండా తానే అధ్యక్షున్ని అంటూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఉన్నాడు. గతంలో ఇదే కాలనీ పార్కు స్థలాన్ని కాపాడాలని అతనే మున్సిపల్ అధికారులకు వినతి పత్రం ఇచ్చి. ఇప్పుడు తానే కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నాడు, పార్క్ స్థలం తనకు దక్కకపోవడంతో కోర్టులను ఆశ్రయిస్తున్నాడని మండిపడ్డారు. ఓం విహార్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గా ఉన్న కమిటీని రద్దుచేసి తాము కాలనీవాసుల అందరి సమక్షంలో నూతన కమిటీ ఓం విహార్ వెల్ఫేర్ అసోసియేషన్ గా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పాత కమిటీ సభ్యులు కమిటీ రద్దు అయ్యిందని కమీషనర్ కు ఫిర్యాదు కూడా చేశారు. పార్కు కబ్జా అడ్డుకుంటున్న కాలనీలోని కొంతమంది సభ్యులను కులం పేరుతో దూషించడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో స్థానిక మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. దానికి స్పందించి నేను మీపై వేసిన హైకోర్టులో ఉన్న కేసును వాపసు తీసుకుంటాను, మీరు నాపై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని ఒప్పంద పత్రాన్ని కూడా రాసుకున్నాడు. అయినా ప్రేమ్ సింగ్ ప్రవర్తనలో మార్పు రాకుండా కాలనీ ప్రజలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతూ ఉన్నాడు. దీనిపైన అధికారులు దృష్టి సారించి అతనిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సంగారెడ్డి, వీరారెడ్డి, బిక్షపతి గౌడ్, కొండలరావు, శ్రీనాథ్ గౌడు, నరసింహామూర్తి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు


వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 24 మేడిపల్లి : ఆధునిక రోబోటిక్ ఆరోగ్య సంరక్షణలో అగ్రగామిగా ఉన్న ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్, నేడు ఉప్పల్ మెయిన్ హైవే రోడ్డులో ఉన్న ఆస్పత్రిలో నాలుగు కొత్త ప్రత్యేక ఆరోగ్య బ్రాండ్లను బుధవారం నాడు ప్రారంభోత్సవం చేశారు. అవి-నెక్సస్ న్యూరో ఇన్స్టిట్యూట్స్, డయాసోల్ డయాబెటిక్ ఫుట్ సెంటర్స్, మైరా రోబోటిక్ ఫిజియో సెంటర్స్ మరియు క్యూరాక్స్ రీజెనరేటివ్ జాయింట్ సెంటర్స్, ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వి. హనుమంత రావు, మాజీ రాజ్యసభ సభ్యులు మరియు మాజీ పీసీసీ అధ్యక్షులు హాజరై,ఈ సెంటర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు. డా. బాలరాజు నాయుడు, వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్, ఒనస్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా. రాజశేఖర్ పప్పు, రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్, డా. తేజస్వి రావు. ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ డా. శ్రీధర్ జక్కెపల్లి, స్పైన్ సర్జన్ మరియు డా. పి.రవి కిరణ్, జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా. బాలరాజు నాయుడు మాట్లాడుతూ, ఈ నాలుగు కొత్త ప్రత్యేక బ్రాండ్ల ద్వారా ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్ సమాజంలోని పెరుగుతున్న ఆరోగ్య అవసరాలను తీర్చడానికి ముందుకు వస్తుందని. న్యూరో కేర్, డయాబెటిక్ ఫుట్ మేనేజ్ మెంట్, రోబోటిక్ ఫిజియోథెరపీ మరియు రీజెనరేటివ్ జాయింట్ కేర్ రంగాలలో అత్యుత్తమ సేవలు



అందించడమే మా లక్ష్యం. ఉప్పల్ ప్రజలకు ప్రపంచ స్థాయి చికిత్స అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము.అభివృద్ధి అలాగే సేవల ప్రయాణం

అని ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్ 2018లో చంపాపేట్ లో బ్రాంచ్ తన మొదటి ప్రయాణాన్ని ప్రారంభించి, ఇప్పుడు ఉప్పల్ లోని సెంటర్లో నాలుగు కొత్త ప్రత్యేక బ్రాండ్లను ప్రారంభించడం ద్వారా ఒకే వేదికపై ఆధునిక రోబోటిక్, రీజెనరేటివ్ మరియు ప్రత్యేక వైద్య సేవలను అందిస్తుందని తెలిపారు.






## ఏటీసీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్**

ఉమ్మడి వరంగల్ జిల్లా, వాయిస్ టుడే: ములుగు రోడ్డు లోని ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి సదుపాయాలను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో పురోగతిలో ఉన్న ఏటీసీ భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఏటీసీకి వెళ్లేందుకు ఉన్న అంతర్గత రహదారిని పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, అప్రోచ్ రోడ్డు నిర్మాణం గురించి అధికారులను, నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారుతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీ కి సంబంధించిన అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అప్రోచ్ రోడ్డును వారం రోజుల్లో పూర్తిచేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఏటీసీ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బాలుర ఐటిఐ ప్రిన్సిపల్ ఎం.చందర్, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ జి. సక్రు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



తిమ్మాపూర్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే):గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి-ఖాజీపూర్ గ్రామాల మధ్యగల మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.77 కోట్ల రూపాయలు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతగా ఆయన చిత్రపటానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎల్ ఎం డీ కాలనీలోని ప్రజాభవన్ లో పాలాభిషేకం చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చొక్కారావుపల్లి- ఖాజీపూర్ గ్రామాల మధ్య మానేరు వాగుపై వంతెన నిర్మాణం కోసం చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్న గన్నేరువరం మండల వాసుల కోరిక కేంద్రం నిధులు మంజూరుతో ఎట్టకేలకు తీరనున్నదన్నారు.వంతెన నిర్మాణానికి సంబంధించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడమే కాకుండా నిదుల మంజూరు కోసం సంబంధితశాఖ మంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు సంప్రదించారన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు,కేంద్ర కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించడానికి గట్టి కృషి చేశారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు.బండి సంజయ్ కుమార్,రేవంత్ రెడ్డి కృషి వల్లనే వంతెన నిర్మాణానికి కేంద్రం 77 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని పేర్కొంటూ వారిద్దరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,కొమ్మెర రవీందర్ రెడ్డి, చొక్కారావుపేట గ్రామ ప్రజలు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కివీ పబ్లిక్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 24 : నగరంలోని అండర్ రైల్వే గేట్ కరిమాబాద్ కివీ పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి ఆధ్వర్యంలో స్కూల్ మైదానం లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సతీష్ మూర్తి మాట్లాడుతూ ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా ప్రకృతిలో దొరికే పువ్వులను పూజించే పండుగ తెలంగాణలో మాత్రమే జరుపుకుంటామని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అని, ప్రకృతిలో దొరికే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగనీ అన్నారు. .విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మ లను పేర్చి సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మలను పేర్చుకొని వచ్చి ఒకచోట పెట్టి వాటి చుట్టూ చప్పట్లు కోలలతో బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ వేడుకలను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజిని అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పేద ప్రజల కడుపు నింపుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**నేను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు పారదర్శకంగా పథకాల అమలు..**

**గత ఎమ్మెల్యే ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదు..**

**15ఏళ్ళు నియోజకవర్గం చాలా నష్టపోయింది..**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి మనం అండగా నిలవాలి**

**ఎవరెంత రెచ్చగొట్టిన నా ద్యాస నియోజకవర్గ అభివృద్ధి పైనే..**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతాయాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



అన్నారు. బుధవారం చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిల్పూర్ మండలానికి సంబందించిన 44మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 44లక్షల 5వేల 104రూపాయల విలువగల చెక్కులను, 32మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 8లక్షల 46వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత ఎమ్మెల్యే పనులు, పథకాలు, పదవులు అమ్ముకోవడమే తప్ప ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. 15ఏళ్ళు నియోజకవర్గం చాలా నష్టపోయిందని, నేను ఆ నష్టాన్ని పుడ్చే ప్రయత్నం చేస్తుంటే నన్ను రెచ్చగొట్టాలని చూస్తున్నారని అన్నారు. అతని పేరు కూడా నేను పలకదలుచుకోలేదని..అతని పేరును ప్రజలు మర్చిపోయారు, పార్టీలు మర్చిపోయాయని ఏద్దేవా చేశారు. తనను ఎవరెంత రెచ్చగొట్టిన నేను రెచ్చిపోనని నా ద్యాస అంతా నియోజకవర్గ అభివృద్ధి పైన మాత్రమే ఉంటుందని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధికి 21నెలలోనే 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనాని కడియం శ్రీహరి తెలిపారు. ఈ 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమేనని కడియం తెలిపారు.

నాపై ఉన్న గౌరవంతో, నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు చేస్తున్నారని అందుకు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనం అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కో పథకం ఒక్కో చరిత్రగా నిలుస్తున్నాయని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 3నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ డైరెక్టర్లు, దేవస్థాన డైరెక్టర్లు, తహసీల్దార్, ఎంపీడివో, ఏవో, ఇతర అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నాకు ధన్యవాదాలు వద్దు.. మీకే కృతజ్ఞతలు అభివృద్ధి కోసం కలిసికట్టుగా నడుద్దాం

## గన్నేరువరం మండల ప్రజలు, ఎమ్మెల్యే కవ్వంపల్లితో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): మానేరు వాగు పై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషిచేసి రూ. 77 కోట్లు మంజూరు చేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, గన్నేరువరం మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు కరీంనగర్లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో బండి సంజయ్ కుమార్ ను వారంతా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. దీనికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ధన్యవాదాలు తెలియజేసిన వారందరికీ తిరిగి కృతజ్ఞతలు తెలియజేశారు. మీ అందరి సహకారంతోనే నేడు మానేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమయిందన్నారు. ప్రజల బలమైన కోరిక, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పట్టుదల నన్ను ముందుకు నడిపించాయని , ఆ దిశలోనే కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ కి పలుమార్లు వంతెన నిర్మాణం కోసం విజ్ఞప్తి చేసి రూ 77 కోట్లు సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. అభివృద్ధి పనుల కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని బండి సంజయ్ కోరారు. ముఖ్యంగా గన్నేరువరం మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దశాబ్దన్నర కాలంగా మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పోరాడుతున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు. ఐక్య కార్యాచరణ సమితి పేరుతో మండల ప్రజలంతా ధర్నాలు,రాస్తారోకోలు, బంద్ లుసహా అనేక ఉద్యమాలు నిర్వహించారు.తొలిసారి ఎంపీగా పోటీ చేసే సమయంలో బండి సంజయ్ కుమార్ వారి ఉద్యమానికి బాసటగా నిలిచారు.గెలిస్తే బ్రిడ్జి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు.నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపాల్సి ఉంది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లుగా ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగలేదు.గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం,రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, కేంద్రంలో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావడంతో మళ్లీ ఈ అంశం తెరపైకి వచ్చింది. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేలా చేశారు. కేంద్రం వద్దకు ప్రతిపాదనలు రాగానే కేంద్ర రోడ్డు, రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని,ఆ శాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి గన్నేరు వరం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు.సానుకూలంగా స్పందించిన గడ్కరీ తాజాగా ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారు.మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు గుండ్లపల్లి పోతూరు రోడ్,బావూపేట ఖాజీపూర్ రోడ్డు నిర్మాణంవల్ల గన్నేరు వరంతోపాటు బెజ్జంకి,ఇల్లంతకుంట, కొత్తపల్లి,కరీంనగర్ మండలాల ప్రజలకు రవాణా కష్టాలు తీరనున్నాయి.ఈ బ్రిడ్జి లేకపోవడంవల్ల గన్నేరువరం నుండి కరీంనగర్ కు రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుంది. దాదాపు 40 కి.మీల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.తాజాగా బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యితే దాదాపు 30 కి.మీలకు పైగా దూరం తగ్గనుంది. చదువుకోవడానికి ప్రతిరోజు కరీంనగర్ వెళ్లే విద్యార్థులతోపాటు వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునే ప్రజలందరికీ ఎంతో ప్రయోజనం చేకూరబోతోంది.ఈ బ్రిడ్జి నిర్మించాలంటూ దశాబ్దన్నర కాలంగా పోరాడుతున్న గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ తీరబోతోంది. వీరంతా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు.




## ఎన్ఎస్ఎస్‌తో సామాజిక చైతన్యం

### ఎన్ఎస్ఎస్ పూర్వ విద్యార్థుల సమావేశం

కరీంనగర్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాగేశ్వరి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నేడు ఎన్ఎస్ఎస్ పూర్వ విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎస్ ఆర్ ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్.కె. మురళి మాట్లాడుతూ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నవ సమాజ నిర్మాతలు అని కొనియాడారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎన్ఎస్ఎస్ మాజీ లైజన్ ఆఫీసర్ డాక్టర్ ఎం.శంకరయ్య మాట్లాడుతూ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామీణ చైతన్యానికి వారధులని కొనియాడుతూ,క్రమశిక్షణ,సేవాభావం తో,ముందుకెళ్లాలని సూచించారు. మరో ముఖ్య అతిథి శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్.ఈ. మనోహర్ మాట్లాడుతూ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నాకోసం కాదు మీకోసం మేమంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని,కొనియాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని, నాయకత్వ లక్షణాలను, పెంపొందించుకోవచ్చు అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ లో ముఖ్య భూమిక పోషించిన పూర్వ మరియు ప్రస్తుత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులను,పూర్వ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను శాలువాలు, మెమెంటులతో ఘనంగా సన్మానించారు.

## వేములవాడ కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి



వేములవాడ కోర్టు ఆవరణలో బుధవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళ న్యాయవాదులు జ్యూడిషల్ సిబ్బందితో కలిసి జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ దేవుళ్లను పూలతో పూజిస్తాము, కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు.ఈ కర్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, మహిళా న్యాయవాదులు కొడిమ్యాల సంగీత, జక్కుల పద్మ, తమిరి అన్నపూర్ణ, మొగిలి సుజాత, బూర సరిత, మమత, నక్క వేద జ్యూడిషల్ మహిళా సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి నిధులు తీసుకురాలేని కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ డిమాండ్



కరీంనగర్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): కేంద్రం ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులు తీసుకురావడంలో, యూరియా తీసుకురావడంలో విఫలమైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు రాజీనామా చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రతి కుటుంబానికి 15000 రూపాయల ఆదాయం పేరుగుతోందని గొప్పలు చెప్తుందని ఎద్దేవ చేశారు. ఈరోజు స్థానిక ముకుందలాల్ మిశ్రా భవన్లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ద్వారా రెండున్నర లక్షల కోట్ల రూపాయల భారాన్ని తగ్గిస్తున్నామని చెబుతోంది.ఈ ఏడు సంవత్సరాల కాలంలో ఎన్ని లక్షల కోట్ల రూపాయలు బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజల నుండి దోచి కార్పొరేట్లకు పెట్టిందో ప్రజల అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ జీఎస్టీ ని భారాన్ని పేద ప్రజలపై మోపి కార్పోరేట్ సంస్థల బొజ్జలు నింపిందని అన్నారు.అదేవిధంగా మన రాష్ట్రానికి రావలసిన మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించడంలో కేంద్ర మంత్రులు విఫలమయ్యారు దీని ఫలితంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రం నుండి 8 మంది పార్లమెంటు సభ్యులు గెలిచి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉండి తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు తేవడంలో, యూరియాను తేవడంలో,పూర్తిగా వైఫల్యం చెందారు.అంతర్జాతీయంగా బిజెపి మోడీ విధానాల వల్ల భారతదేశం యొక్క అస్తిత్వాన్నీ కోల్పోతుంది. అమెరికా టారిఫ్ ల యుద్ధం చేస్తుంటే యుద్ధంలో మోడీ ప్రభుత్వం సరైన విధంగా యుద్ధం చేయలేకపోతున్నారు.ఐక్యరాజ్యసమితిలో రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని భారతదేశం పెంచి పోషిస్తుందని ట్రంపు మాట్లాడుతుంటే దాన్ని కనీసం మోడీ ఖండించలేకపోతున్నాడని ,అమెరికాలో నిరుద్యోగానికి ఇండియన్స్ కారణమని తప్పుడు కూతలు కూస్తుంటే మోడీ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు? ఇప్పటికి కూడా తగ్గిన జిఎస్టి స్లాబుల కనుకూలంగా మార్కెట్లో నిత్యవసర సరుకుల ధరలు తగ్గించడం లేదని దీనివలన పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించిన నీళ్లు నిధులు నియామకాలు చేపట్టకపోవడంతో తెలంగాణ అన్యాయం జరిగిందని మా ప్రభుత్వం వస్తే వచ్చిన సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, వికలాంగుల పెన్షన్ పెంచుతామని, పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం వలె ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందుతుందన్నారు.ఈ రాష్ట్రంలో 120 గజాల ఇంటి స్థలం కోసం అనేక ప్రాంతాలలో లక్షలాది మంది పేద ప్రజలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే వారి గుడిసెలను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తూ లాఠీ చార్జ్ చేస్తుందన్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తే గత ప్రభుత్వానికి పార్టీని గత ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో దేశంలో ప్రత్యేక విధానాల కోసం కలిసొచ్చే పక్షాలన్నిటిని కలుపుకొని సమరశీల పోరాటం చేస్తామని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటివరకు 30 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని దీంతో రైతు లు తీవ్రంగా నష్టపోతునారు.ఈ జిల్లా నుంచి ఎన్నికైన కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు? ఈ ఎస్ ఐ హాస్పిటల్, త్రిబుల్ ఐటీ తేలేకపోయాడు,ఏళ్ల తరబడి రైల్వే బ్రిడ్జి అసంపూర్తిగా ఉన్నది, ఏ ఒక చిన్న తరహా పరిశ్రమ తీసుకురాలేకపోయాడు,ఈ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో ఉద్యమాల కొనసాగిస్తామని అన్నారు.ఈ పాత్రికేయుల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి బీమా సాహెబ్ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, ఎడ్ల రమేష్, కె నాగమణి,డి నరేష్ పటేల్.సీనియర్ నాయకులు పుల్లెల మల్లయ్య పాల్గొన్నారు.



## వ్యవసాయ ఆధునికీకరణలో డ్రోన్ పాత్ర కీలకం

### మన అగ్రిటెక్‌లో డ్రోన్ మేళాను ప్రారంభించిన ఎనమాముల గ్రేడ్ సెక్రటరీ జి.రెడ్డి

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 24 : ఆధునిక వ్యవసాయం చేయాలనే తపన,ఉత్సాహానికి చాలా మంది రైతులు మొగ్గు చూపుతుంటారు. కూలీల కొరత ఇతర సమస్యల దృష్ట్యా రైతులు ఆధునిక వ్యవసాయం వైపు మల్లుతున్నారు. అందులో భాగంగా మన అగ్రిటెక్ వరంగల్ వారు రైతాంగానికి సువర్ణావకాశం కల్పించే దిశగా బుధవారం వ్యసాయ మార్కెట్ లో డ్రోన్ మేళా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆసియాలోనే అతిపెద్ద రెండవ గ్రేన్ మార్కెట్ కేంద్రంగా నెలకొల్పిన మన అగ్రిటెక్ సంస్థ లో వివిధ రకాల కంపెనీల డ్రోన్ స్ప్రేయర్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎనమాముల మార్కెట్ గ్రేడ్ సెక్రటరి చేతుల మీదుగా డ్రోన్స్ ఎగరేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రోన్ స్ప్రేయర్స్ లో రకాలు మరియు వాటి పనితీరు ఇతర సాంకేతిక సమాచారంతో పాటు అన్ని డ్రోన్స్ యొక్క సమాచారం డ్రోన్ మేళా ద్వారా రైతులకు,ఆధునిక వ్యవసాయ ప్రేమికులకు తెలిపడం జరిగింది. డ్రోన్ ఎగరేసే సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యలు ఇతర అంశాల పట్ల పూర్తి అవగాహన కల్పిస్తు ఆధునిక వ్యవసాయంలో మరో ముందడుగు వేయడానికి మన అగ్రిటెక్ దోహద పడుతుందని అయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత మాట్లాడుతూ... వ్యవసాయ రంగంలో నూతన ఒరవడి సృష్టించి ఆధునిక వ్యవసాయంలో ఎన్నో మార్పులు జరుగుతున్న తరుణంలో పిచికారి వ్యవస్థలో జరుగుతున్న మార్పుల దృశ్యా మన అగ్రిటెక్ ద్వారా రైతులకు నూతన అవకాశం కల్పిస్తున్నది అందులో భాగంగా ఇప్పటికే పలుమార్లు డ్రోన్ మేళా ఏర్పాటు చేసి పలువురు ఆశావహులకు డ్రోన్ అందించడం జరిగింది.

వ్యవసాయ రంగంలో డ్రోన్స్ యొక్క ప్రాముఖ్యత వాటి పనితీరు పూర్తిగా తెలిసే విదంగా నేడు మన అగ్రిటెక్ లో భారీ ఎత్తున డ్రోన్ మేళా నిర్వహించడం జరిగింది.పలువురు ఆశావహులు, రైతులు,రైతు ప్రేమికులు హాజరయ్యి డ్రోన్ గురించి తెలుకోవడం జరిగింది. ఈ డ్రోన్స్ ను మన అగ్రిటెక్ లో లోన్ మరియు సబ్సిలో సైతం అందించే దిశగా సాగుతున్నాం. ౨ైతులకు గత 8ఏండ్లు గా ఆధునిక పరికరాలను అన్ని రకాల సేవలను అందిస్తున్నాం నేడు డ్రోన్ స్ప్రేయర్స్ తో మరో ముందడుగు వేసి డ్రోన్స్ తక్కువ ధరలో అందించడం జరుగుతుంది. ఆసక్తి గలవారు మన అగ్రిటెక్ ను సంప్రదించగలరని వారు తెలిపారు.




## చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధికి కృషి

- చేనేత సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే) చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉత్పత్తి, వినియోగదారుల సంఘం లిమిటెడ్ సర్వసబ్య సమావేశంలో ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. నేత కార్మికులకు గడిచిన పదేళ్ల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసమని అన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలు జమ చేస్తున్నామని అన్నారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు అందించామని అన్నారు. వస్త్ర పరిశ్రమలో ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతుల మాదిరిగానే నేత కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో నేతన్న భీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో నమోదు కాబడిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం ద్వారా ఇప్పటివరకు 15.62 లక్షల మంది చేయడం జరిగిందని అన్నారు..ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.




## నిఫా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్‌కు అవార్డు

కరీంనగర్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే):ఢిల్లీలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్ట్స్ అండ్ ఆక్టివిటీస్ ( నిఫా) సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఒకటో డివిజన్,తీగల గుట్టపల్లి తాజా మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రటరీ కోలగని శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాలలో నుండి అధిక సంఖ్యలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు గాను నిఫా తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ కోలగాని శ్రీనివాస్ కి అవార్డు దక్కింది.ఈ సందర్భంగా కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం ఒకరికి జీవితాన్ని ప్రసాదిస్తుందనే భావనతో అనేక జిల్లాల్లో రక్తదాన శిబిరాలను అత్యధికంగా చేపట్టడం జరిగిందని తెలిపారు.అన్ని దానాల్లో కన్నా రక్తదానం ఓ మహత్తర కార్యక్రమమని, అలాంటి కార్యక్రమాల్లో తాను భాగస్వామ్యం కావడం,ఈ సేవకు అవార్డు దక్కడం సంతోషంగా ఉందన్నారు.

## కుటుంబ విలువల పరిరక్షణకు హిందువులు నడుం బిగించాలి

కరీంనగర్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): కుటుంబ విలువల పరిరక్షణకు ప్రతి హిందువు నడుము బిగించాలనీ ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తి కొండ రాజశేఖర్ అన్నారు.ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్.భాగ్యనగర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక భాగ్యనగర్ దుర్గా మాత మండపంలో విజయదశమి ఉత్సవం జరిగింది.ఈ ప్రోగ్రాంకు ప్రధాన వక్తగా హాజరైన గుత్తి కొండ రాజశేఖర్ మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత,హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం,ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు.దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ముఖ్య అతిథిగా హాజరైన చిదుర సురేష్ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ వందేళ్లుగా రాజ్యాంగ బద్ధంగా ఈ దేశ అభ్యున్నతి కొరకు పనిచేస్తుందని చెప్పారు. వ్యక్తిత్వ నిర్మాణానికి,దేశ నిర్మాణానికి కుటుంబమే ఆధారమని ఆయన వివరించారు.ఈ దేశ అఖండతకు,వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు.దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు.ఈ ఉత్సవంలో ఆర్.ఎస్.ఎస్ జిల్లా సంఘచాలక్ దురిశెట్టి నిరంజనాచారి , కమిటీ సభ్యులు బస్తీ ప్రముఖులు మాతలు పాల్గొన్నారు.




## వివేకానందలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

కరీంనగర్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే):జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఫార్మేషన్ డే (56 వసంతాలు) నుపురస్కరించుకొని ఘనంగా వేడుకలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సమాజ సేవ పట్ల వ్యక్తిగత బాధ్యతను కలిగి ఉండాలని, తద్వారా నవభారత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజ సేవ పట్ల అంకితభావంతో పనిచేయాలని మరియు సామాజిక స్పృహను అలవర్చుకోవాలని తద్వారానే సమాజాన్ని చైతన్య పరచవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలను నాటి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైరం మహేష్, నాంపల్లి శ్రీనివాస్ ఏ సి ఓ బి. సంపత్ కుమార్ ఏవో బి. శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



## పట్టణ మున్నూరు కాపు సంఘము ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం

వేములవాడ, సెప్టెంబర్ 24 వాయిస్ టుడే) వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘము ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పట్టణం లో మున్నూరు కాపు కుల బాంధవులలో పలువురు డాక్టర్స్,వ్యాపారవేత్తలు, ఉద్యోగస్తులు సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది వీరిలో డాక్టర్ నామాల ప్రదీప్, డాక్టర్ కోయినేని రాజేందర్ , డాక్టర్ అయితం పరశురాం, డాక్టర్ మట్లపల్లి మహేందర్, నామాల ప్రసాద్, నామాల ప్రశాంత్, నామాల ప్రణీత్, కోయినేని హరిప్రసాద్, కోయినేని శివశంకర్, నందరమేష్, నందిగోవర్ధన్, తొగరిసాయికుమార్, నరిగె శ్రీనివాస్, ఇట్టి కుల బాంధవులలో ఒక్కో సభ్యునికి 25,000 ల రూపాయలతో తమ సభ్యత్వాలు తీసుకొన్నారు అలాగే వేములవాడ పట్టణంలో ఉన్న మున్నూరు కాపులు ఎవరైనా తమ సభ్యత్వాలు నమోదు చేసుకోవాలంటే వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘంలో సంప్రదించగలరని తెలియజేశారు. సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో వేములవాడ పట్టణమున్నూరు కాపు సంఘము అధ్యక్షులు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి, బింగిశ్రీనివాస్,ప్రధానకార్యదర్శిసోమినేనిమహేష్,ఉపాధ్యక్షులు ఉప్పుల దేవరాజ్, వరి లక్ష్మీనారాయణ, మద్రిపల్లి మల్లేశం, ఆకుల శ్రీనివాస్, నమాల శేఖర్, కూరగాయల శంకరయ్య, కోశాధికారి రామతీర్థపు వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి జయవరపు శ్రీధర్, కార్యదర్శులు చిలుక దేవరాజు, ఇప్పపూ ల వినోద్, బుట్టి రమేష్, రైకనపాట అంజయ్య, జాయింట్ సెక్రటరీ బోనాల శివ, మీడియా కన్వీనర్ తొగరి కరుణాకర్, చేకూర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం.

**– నియోజకవర్గ వ్యాప్తంగా మసీదులో కమ్యూనిటీ హాల్,కబరిస్తాన్,శాదిఖానలకు నిధులు మంజూరు.**

**– సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ మైనారిటీ సోదరులు.**

హుజురాబాద్ సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఇప్పుడు మోక్షం లభిస్తుందని దానికి సహకరించిన ప్రణవ్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ సోదరులు. బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలో బోర్నపల్లిలో గల శాదిఖాన కమ్యూనిటీ హాల్ పది లక్షల రూపాయలు,హుజూరాబాద్ మండల పరిధిలోని కందుగుల కమ్యూనిటీ హాల్ కు పది లక్షలు,పెద్ద పాపయ్యపల్లి కబరిస్తాన్ ప్రహరీ గోడకు అయిదు లక్షలు,వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గల హసీర్ ఖానాకు నాలుగు లక్షలు అన్ని మొత్తం కలిపి 29 లక్షల విలువ చేసే నిధులను ఎస్డిఫ్ ఫండ్ ద్వారా ప్రణవ్ బాబు మంజూరు చేపించారని వారికి, జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇవ్వడమే కాకుండా వాటిని ఆచరణలో పెడుతున్నారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఖమ్మం తెలంగాణ భవన్ బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిధిగా ఎంపీ వద్దిరాజు

ఖమ్మం: (వాయిస్ టుడే ) బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం లో బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బతుకమ్మ వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాళ్ల ఉపేందర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వారితో పాటు ఖమ్మం నగర ప్రముఖులు ఆకుల గాంధీ,బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్,పగడాల నాగరాజు,శీలంశెట్టి వీరభద్రం,బమ్మెర రాంమూర్తిలు తదితర ప్రముఖులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి, బతుకమ్మలను తలపై పెట్టుకుని ఈ వేడుకలలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ని కలిసిన మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్

వేములవాడ, సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే) ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆది శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఆది శ్రీనివాస్ కొండ దేవయ్య పటేల్ కు విజయవంతంగా విదేశాల పర్యటన పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొండ దేవయ్య పటేల్, స్థానిక వేములవాడ పట్టణ మున్నూరు కాపు సభ్యులు మున్నూరు కాపు కుల అభివృద్ధి గురించి భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో చర్చలు జరిపారు.కూరగాయల కొమరయ్యపటేల్, కోయి నేని బాలయ్యపటేల్, ఇప్పపుల అజయ్ పటేల్, తోటరాజుపటేల్, బొందిల మహేష్ పటేల్, ఉప్పుల దేవరాజుపటేల్, వరి లక్ష్మణ్ పటేల్, చిలుక దేవరాజుపటేల్, చేకూర్తి నవీన్ పటేల్ మున్నూరు కాపు కుల సభ్యులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖాన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి : ఎర్రబెల్లి సంపత్ రావు



జమ్మికుంట సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): హుజురాబాద్ ప్రభుత్వ దవాఖానలో సూపర్వైజర్, పేషంట్ కేర్,సెక్యూరిటీ గార్డ్, ఇతరత్ర పనులు చేయడానికి ప్రభుత్వం వద్ద కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అర్హత లేనటువంటి వ్యక్తులను వేల రూపాయలు వారి వద్ద తీసుకుని ఉద్యోగంలో పెట్టుకోవడం జరిగిందని బి జె పి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు ఆరోపించారు. దాని కారణంగా హాస్పిటల్ కు వచ్చే రోగులను సరిగ్గా పట్టించుకోకపోవడమే కాకుండా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ ఇక్కడ సరైన చికిత్స జరగదని మీరు ప్రైవేట్ హాస్పిటల్స్ కి వెళ్ళండి అని వరంగల్, హన్మకొండ,కరీంనగర్, జమ్మికుంట లాంటి ప్రాంతాలకు పంపించి పేద ప్రజలను ఘోరంగా మోసం చేశారని సంపత్ రావు ఆరోపించారు. ప్రైవేట్ హాస్పటల్స్ తో కుమ్మకై లక్షల రూపాయలు కమిషన్ తీసుకొని రోగులకు తీవ్ర నష్టం చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లడంతో జిల్లా కలెక్టర్ దీనిపైన విచారణ జరిపి అక్రమాలు జరిగాయని నిర్ధారన కావడంతో సుమారు 20మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్నారని సంపత్ రావు వాపోయారు. కానీ ఎలాంటి అర్హత లేకున్నా వేల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇచ్చిన హాస్పిటల్ కాంట్రాక్టర్ పైన చైర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పేద ప్రజలను (రోగులను) నిండా ముంచడానికి కారణమైన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని అతని కాంట్రాక్ట్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు,లేనట్లయితే ఇలాంటి అక్రమార్కులకు (కాంట్రాక్టర్) అడ్డు అదుపు లేకుండా పోతోందని అన్నారు.

## కరీంనగర్ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్నాం బండి సంజయ్ సహకరిస్తున్నారు

**ప్రజల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్న పొన్నం**



కరీంనగర్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): హుస్నాబాద్ నియోజకవర్గం సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి పనిచేస్తున్నట్లు రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం,అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకరిస్తున్నారని చెప్పారు.దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బండి సంజయ్ ఆహ్వానం మేరకు పొన్నం ప్రభాకర్ కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో కలిసి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత 18 ఏళ్లుగా అమ్మవారి మాల వేసుకుని మహా శక్తి ఆలయంలో సర్వేజనా సుఖినోభవ (అందరూ బాగుండాలి) దీక్ష చేపట్టి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.బండి సంజయ్ ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు.రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు అని పేర్కొన్న పొన్నం ప్రభాకర్ సహృద్భావ వాతావరణంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రిగా ఉన్నందున హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏ సమస్య ఉన్నా బండి సంజయ్ దృష్టికి తీసుకెళుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం,అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. తామిద్దరం(బండి సంజయ్,పొన్నం ప్రభాకర్)విద్యార్థి సంఘం నుండి ఎదిగిన నేతలమని, ప్రజల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని చెప్పారు. జిల్లా అభివృద్ధిలో మా పాత్ర ఉండేలా పనిచేస్తున్నామని వివరించారు.

## రక్త దానం చేయండి - ప్రాణాలు కాపాడండి

### చందుపట్ల వెంకటేష్ స్మారకార్థం మెగా రక్తదాన శిబిరం

హుజురాబాద్ సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): బుధవారం రోజు హుజూరాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామంలో చందుపట్ల వెంకటేష్ స్మారక రక్తదాన శిబిరము ఆలయ ఫౌండేషన్ సౌజన్యంతో గ్రామ అభివృద్ధి కమిటీ పోతిరెడ్డి పేట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి శిబిరాన్ని హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్, డాక్టర్ తొగరు విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ టి కరుణాకర్, డాక్టర్ టీ విద్యాసాగర్ మరియు వెంకటేష్ తండ్రి గ్రామ పౌరుడు తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ గ్రామంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించినారు. అన్ని దానముల కన్నా రక్తదానం మిన్న అని తెలియజేస్తూ ఒక రక్తపు చుక్క అనేకమంది ప్రాణాలను కాపాడుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రక్త దానం చేయండి ప్రాణాలను కాపాడండి అని ప్రజలకు సూచించినారు.

# జీఎస్టీ సంస్కరణలతో వ్యాపారాలు పెరిగాయి

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన వ్యాపారులు, మెడికల్ అసోసియేషన్ నాయకులు**

**దసరా బతుకమ్మ పండుగకు ముందే ప్రజలందరికీ, వాణిజ్య వ్యాపారులకు మోదీ ఇచ్చిన గిఫ్ట్.**

**కరీంనగర్ వర్తక వ్యాపారులతో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు.**

కరీంనగర్, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): అన్నా...జీఎస్టీ సంస్కరణలతో మా వ్యాపారం పెరిగింది. వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలుపై పెద్ద ఎత్తున ధర తగ్గింది.ప్రధానమంత్రి మోదీకి మా తరపున థ్యాంక్స్ చెప్పండి అంటూ కరీంనగర్ కు చెందిన పలువురు వర్తక,వాణిజ్య వ్యాపారులు పలువురు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ప్రధానితోపాటు జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ టీవీ షోరూం యజమాని బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా కొనుగోలు దారుడికి నూతన టీవీ అందించారు.మెడికల్,అగ్రికల్చర్ వ్యాపారులు సైతం బండి సంజయ్ ను కలిసి జీఎస్టీ పన్నుల భారం తగ్గించినందుకు కేంద్ర ప్రభుత్వనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద,మధ్యతరగతి కుటుంబానికి




నేరుగా లాభం చేకూరబోతోందన్నారు.ముఖ్యంగా దినసరి అవసరాల వస్తువులు,గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందన్నారు. దసరా బతుకమ్మ పండుగకు ముందే ప్రజలందరికీ, వాణిజ్యవ్యాపారులకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని తెలిపారు.మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తోందన్నారు. పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి లాంటిదన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు.ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు.పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తూ,పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగాముందుకు కొనసాగుతుందన్నారు. ఇకపై ప్రజలకు తమ రోజువారీ అవసరాల కొనుగోళ్లపై భారీ ఉపశమనం లభిస్తుందని, దీంతో డబ్బు మిగిలి, గృహజీవనం సులభంగా మారను ందన్నారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే జీఎస్టీ తగ్గింపు నిర్ణయం సాధ్యమైందన్నారు. ఈ నిర్ణయం వల్ల వర్తక వ్యాపారులకు కూడా మంచిరోజులు ప్రారంభమయ్యాయ న్నారు.మోదీ పాలనలో ప్రజలకు అన్ని విధాల ఉపశమనం లభించేలా,సామాన్య ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించి, ముఖ్యంగా వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా జీఎస్టీపై నిర్ణయాలు తీసుకుందన్నారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు,ఎయిర్‌పోర్టులు, డిజిటల్ సదుపాయాల్లో వేగంగా అభివృద్ధి జరిగేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకొని ముందు కొనసాగుతుందన్నారు.దాని ఫలితాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని.అటు తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై ట్యాక్స్‌లు విపరీతంగా వేస్తున్నారన్నారు.విద్యుత్ చార్జీలు పెంపు,ఇంధన ధరలు పెంపు,మద్యం ధరలు పెంపు,రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు,బస్సు చార్జీలు పెంపు,ఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయన్నారు.